# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 13-03-2024 | సంపుటి: 17 | సంచిక: 05 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఆధార్ ఉచిత అప్‌డేట్ నమోదు

### గడువు మరో 3నెలలు పొడిగింపు




న్యూఢిల్లీ,మార్చి12: ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో

మిగతా 2లో..

## మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకటన

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ప్రకటించిన కెసిఆర్



హైదరాబాద్,మార్చి12: తెలంగాణలో లోక్ సభ ఎన్నికల హడావిడి జోరందుకుంది. ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. ఇప్పటికే పార్టీలు ఆయా స్థానాలకు ఎంపీ అభ్యర్థుల

మిగతా 2లో..


Government of India

## మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

అంటే సులభతర జీవనానికి గ్యారంటీ

హమారా సంకల్ప్ వికసిత భారత్

ఉజ్జ్వల యోజనతో 10 కోట్ల వంట గదులకు పొగ నుంచి విముక్తి

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి



dbc 22201/13/0351/2324




# 16 బీసీ కార్పోరేషన్ల ఏర్పాటు

- డిఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు
- ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేబినెట్ ఆమోదం
- ఇందిరమ్మ ఇళ్లకు 22,500 కోట్ల కేటాయింపు
- అర్హులైన పేదలకు త్వరలో తెల్ల రేషన్ కార్డులు
- కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను తిరిగి ఎమ్మెల్సీలుగా ఎంపిక
- కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకిని చంద్రఘోష్ విచారణ
- అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్‌ప్లాంట్ అక్రమాలపై విచారణ
- రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు
- తెలంగాణ కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

**తెలంగాణ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్ లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. 6 గ్యారంటీల అమలుపైనా మంత్రివర్గ భేటీలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఆమోద ముద్ర వేశారు. తొలి దశలో 4 లక్షల 56 ఇళ్లు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అర్హులకు కొత్త తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. తెలంగాణ మంత్రిమండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఓబీసీ , ఎస్సీ, ఎస్టీల కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.**



హైదరాబాద్,మార్చి12: తెలంగాణ కేబినేట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 16 బిసి కార్పోరేషన్ల ఏర్పాటు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లకు 22,500 కోట్ల కేటాయింపు చేయాలని నిర్ణయించింది. అలాగే కోదండరామ్, అమిర్ అలీ ఖాన్‌లను తిరిగి ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తూ కేబినేట్ తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు అమోదం తెలిపారు. ఈ భేటికి సంబంధించిన

మిగతా 2లో..

## కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడూ ఒక్కటే

- పదేళ్ల మోడీ విజయాలు ఇంటింటికీ చేరాలి
- తెలంగాణలో 12 ఎంపి సీట్లు గెలుపు లక్ష్యంకావాలి
- మూడోసారి మోడీ ప్రధాని కావాలన్నదే ప్రజల ఆకాంక్ష
- బిఆర్ఎస్ పదేళ్లపాటు అవినీతితో తెలంగాణను దోచుకుంది
- అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం

బూత్‌లెవల్ కార్యాకర్తల భేటీలో అమిత్‌షా పిలుపు

హైదరాబాద్,మార్చి12: ప్రధాని మోదీ గత పదేళ్లలో సాధించిన విజయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ సోషల్ మీడియా వాలంటీర్లకు పిలుపు ఇచ్చారు. వాస్తవాలు వివరించేందుకు సోషల్ మీడియా వాలంటీర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని అమిత్ షా నిర్దేశించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీజేపీదే అధికారమని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.

మిగతా స్టేట్ రౌండప్ లో

## రైలు పట్టాలపై జీవితం ప్రారంభించా

- అందుకే వారి కష్టాలు బాగా తెలుసు
- గత పదేళ్లలో రైల్వేల గణనీయ ప్రగతి
- పలు కార్యక్రమాలను ప్రారంభించిన మోడీ
- దేశవ్యాప్తంగా మరో 10 వందేభారత్ రైళ్లు
- జెండాఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ
- వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్
- ఆదిలాబాద్‌లో వన్ స్టేషన్ -వన్ ప్రొడక్ట్
- బడ్జెట్ లో రైల్వేకు కేంద్రం అధిక ప్రాధాన్యత
- నాంపల్లిలో త్వరలో కొత్త రైల్వే స్టేషన్ పనులు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి





న్యూఢిల్లీ/హైదరాబాద్,మార్చి12: రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్ర మోదీ గతాన్ని గుర్తు చేసుకొన్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. అహ్మదాబాద్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశం కోసమే తప్ప.. రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకునేందుకు మా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే భాజపా సర్కారు ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పుపడుతున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే. నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన

మిగతా 2లో..

## కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

### 43 మంది అభ్యర్థులతో జాబితా ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి12: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. సెకండ్ లిస్టులో 43 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల్లో అభ్యర్థులను మాత్రం ప్రకటించలేదు. తొలి జాబితాలో తెలంగాణ నుంచి నలుగురు అభ్యర్థులనే ప్రకటించింది. ఈసారి మాత్రం రెండు రాష్ట్రాల ప్రస్తావన లేదు. ఇక మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్‌కు కంచుకోట అయిన

మిగతా 12లో..

## తప్పుడు సమాచార వ్యాప్తికి అడ్డుకట్ట

### గూగుల్‌తో జతకట్టిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,మార్చి12: సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు కొన్ని చర్యలు చేపట్టింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చూడడంతో పాటు ఏఐని వినియోగించి రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఓటరుగా పేరు ఎలా నమోదు చేసుకోవాలి? ఎలా ఓటు వేయాలి? వంటి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవడం కోసం ఈసీతో జట్టు కట్టినట్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్‌ఫేక్, మార్ఫింగ్ చేసిన

మిగతా 12లో..

## హర్యానాలో రాజకీయ చదరంగం

- సిఎం పదవికి మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా
- హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీ
- ఎంపికచేసిన బిజెపి అదిష్టానం
- అభినందించిన బిజెపి శ్రేణులు

చండీఘడ్,మార్చి12: హర్యానాలో బీజేపీ సీనియర్ నేత, సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా నేపథ్యంలో కొత్త సీఎంకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా పార్టీ నుంచి వెలువడింది. హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీని ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సైనీ సాయంత్రం 5 గంటలకు హర్యానా సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నయాబ్ సింగ్ సైనీ ప్రస్తుతం హర్యానా బీజేపీ అధ్యక్షుడు, కురుక్షేత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఉన్నారు. సైనీ జనవరి 25, 1970న



మిగతా 2లో..

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే కాంగ్రెస్‌కు అధికారం
- మహాలక్ష్మి స్వశక్తి మహిళా' పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి12: తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డల



ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో 'మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని సీఎం ప్రారంభించారు. మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సోనియాగాంధీ

మిగతా 12లో..

## టీఎస్ఆర్టీసీలో కొత్తగా 25 ఎలక్ట్రిక్ బస్సులు

### నెక్లెస్‌రోడ్డులో ప్రారంభించిన భట్టి

ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు

హైదరాబాద్,మార్చి12: రాష్ట్రంలో టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చేశాయి. మంగళవారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... 25 ఎలక్ట్రిక్ బస్సులను ఈరోజు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడేవారని.. ఆర్టీసీ ఆస్తులను కోల్పోతుందనే ఆందోళన ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారని డిప్యూటీ సీఎం అన్నారు. టీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడు కుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా స్టేట్ రౌండప్ లో






## రంజాన్ మాసం ప్రారంభం

### కఠిన ఉపవాస దీక్షలకు విశేషం

హైదరాబాద్,మార్చి12:నెలవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. మంగళవారం నుండి నెలరోజులపాటు ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తారు. అత్యంత కఠినమైన దీక్షలతో ఉపవాసం చేయడం ఈ మాసం విశేషంగా చెప్పుకోవాలి. ఉపవాస దీక్షలో ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోరు. వేకువజాము నుంచి సాయంత్రి వరకు పచ్చిగంగ కూడా ముట్టరు. తరవాత ఉపవాసం విడుస్తారు.ఇలా నెలరోజులపాటు ఉపవాసదీక్ష చేయడం ముస్లిల

మిగతా 12లో..

# సంపాదకీయం

## బిజెపి గొంతులో పచ్చివెలక్కాయ ?

ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు రాజకీయ పార్టీల గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లు అయ్యింది. వివరాలు వెల్లడించాలని ఎస్‌బిఐని ఆదేశించిన నేపథ్యంలో ఇప్పుడు ఏం జరుగుతుందో అని దేశమంతా ఆసక్తిగా చూస్తోంది. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో గుప్తనిధులను సమకూర్చిపెట్టే విధానానికి ఏకైక వ్యవహర్తగా, కర్తగా ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సోమవారం సుప్రీంకోర్టుకు పెద్ద షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల వివరాలను ఎన్నికల సంఘానికి అందచేయాలని ఆదేశించింది. ఇది గుప్తంగా ఉంచాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనికి గడువు ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇది ఓరకంగా ప్రజాస్వామ్యంలో ఓ గట్టి నిర్ణయంగా చూడాలి. రాజకీయ పార్టీలు వివిధ వ్యాపారులు, వాణిజ్య వర్గాల నుంచి డబ్బులు పోగేసుకుని ఎన్నికల్లో కర్చు పెట్టి అధికారంలోకి రాగానే ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి. రాజ్యాంగవ్యతిరేకం అంటూ ఫిబ్రవరి 14న ఆ విధానాన్ని కొట్టివేసి, వాటి అమ్మకాలను నిలిపివేసిన సుప్రీం కోర్టు, గత నాలుగేళ్లలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలని, ఈసీ ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గతపరచాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు వెలువడిన మూడు వారాలకు, గడువుకు కేవలం రెండు రోజుల ముందు, ఆ ప్రక్రియ అత్యంత సంక్లిష్ట మైనదని జూన్ 30 వరకూ గడువు పెంచాలని సుప్రీంకోర్టుకు ఎస్‌బిఐ విన్నవించుకుంది. సార్వత్రిక ఎన్నికల్లోగా ఈ బాండ్ల సంగతి తేల్చి, గోప్యంగా ఛేదించి, సమస్త వివరాలను ప్రజలకు అందించాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎస్‌బిఐ ఇప్పుడు ఆ సదాశయాన్ని వమ్ముచేయడానికి ప్రయత్నిస్తున్నది. కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉన్నానని అంటూనే ఎన్నికలు ముగిసేవరకూ రహస్యాన్ని దాచాలనుకుంటోంది. ఈ క్రమంలో ఇక లాభం లేదనుకున్న సుప్రీం వెంటనే వివరాలు సమర్పించాలని, గోప్యతకు ఆస్కారం లేదని కఠినంగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించడానికి గడువు ఇవ్వాల్సిన అవసరమేముందని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. సుప్రీం తీర్పును వమ్ము చేయకండి, అడ్డదారులు తొక్కకండి అని విపక్షపార్టీ నేతలతో సహా న్యాయకోవిదులు, మేధావులు అప్పట్లోనే ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. మోదీ ప్రభుత్వం ఆర్డినెన్సుతో తీర్పును వమ్ముచేయ వచ్చునని కొందరు అనుమానించారు. ఇప్పుడు బ్యాంకును అడ్డుపెట్టుకొని మోదీ ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరదీసిందన్న విమర్శలు బలంగా వినిపించాయి. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా వుందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పథకాన్ని రద్దు చేసింది. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ తీర్పు మోడీ ప్రభుత్వానికి రుచించదు. తీర్పు అమలును దెబ్బ తీసేందుకు ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న విమర్శలు ఉన్నాయి. 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తాజా తీర్పు మేరకు ఈ నెల 15 కల్లా వెబ్‌సైట్లో పొందు పర్చాల్సి ఉంటుంది. బాండ్లను కొనుగోలు చేసిన వివరాలు, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, బాండ్ల విలువ వంటి వివరాలను అందచేయాలని కోరింది. ఆ వివరాలన్నింటినీ మార్చి 12కల్లా ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని కోరింది. అయితే ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించ డానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ మార్చి 4వ తేదీన సుప్రీంను ఆశ్రయించింది. జూన్ 30 వరకు గడువు కావాలని కోరింది. అంటే చెప్పిన పని పూర్తి చేయాలంటే ఎస్‌బిఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల గడువుకు బదులుగా మరో 116 రోజులు కావాలని పేర్కొంది. అంటే లోక్‌సభ ఎన్నికలయ్యే వరకు ప్రజలు ఎన్నికల బాండ్ల వివరాలను తెలుసుకోకుండా చేయాలన్నదే దాని ఉద్దేశం. ఎస్‌బిఐ డిజిటలైజ్ చేయబడిన బ్రాంచిలో ఏ వ్యక్తి లేదా సంస్థ బాండ్‌ను కొనుగోలు చేసినా వెంటనే అది డిజిటల్‌గానే నమోదవుతుంది. బేరర్ బాండ్‌ను మరే ఇతర ఎస్‌బిఐ బ్రాంచీల్లోనైనా డిపాజిట్ చేయవచ్చు. దానికి కూడా డిజిటల్ రికార్డు వుంటుంది. అందువల్ల, ఎస్‌బిఐ కేవలం కుంటి సాకులు, బూటకపు కారణాలు చెప్పిందన్న విషయం స్పష్టమవుతోంది. దీంతో సుప్రీం గడువుకు ముందే గట్టి హెచ్చరిక చేసింది. దీనిని బయట పెట్టాల్సిందేనని పేర్కొంది. వివరాలు వెల్లడించాల్సిందేనని అటు ఎస్‌బిఐ తో పాటు, ఇసికి కూడా ఆదేశాలు ఇచ్చింది. ఇది ఓ రకంగా పాలక బిజెపికి మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. ఇప్పటివరకు జారీ చేసిన, ఉపయోగించుకున్న ఎన్నికల బాండ్ల వివరాలు ప్రచురితం కాకుండా అడ్డుకోవడానికి మోడీ ప్రభుత్వానికి, పాలక బిజెపికి అనేక కారణాలు వున్నాయి. పైగా పరస్పరం ఇచ్చి పుచ్చుకునేందుకు వెసులుబాటు కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించారంటూ కోర్టే స్వయంగా వ్యాఖ్యానించింది. బిజెపి అందుకున్న ఎన్నికల బాండ్ల వివరాలను ప్రచురించడం వల్ల బహిర్గతమయ్యే కోణం మరొకటి వుంటుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బిజెపికి దాదాపు రూ.335 కోట్లు కార్పొరేట్ విరాళంగా ఇచ్చిన కంపెనీలు కనీసం 30 వున్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. ఒకసారి ఎన్నికల బాండ్ల వివరాలు బయటకు వస్తే, ముడుపులు తీసుకుని అవినీతికి పాల్పడినందుకు ప్రతిగా ఏమిచ్చారో నిర్ధారణ అవుతుంది. కేంద్ర దర్యాప్తు సంస్థల బలవంతపు చర్యలు, బ్లాక్‌మెయిలింగ్ ఎత్తుగడల ద్వారా నిధులు ఎలా వసూలు చేస్తున్నారో తెలిసి పోతుంది. దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చేసిన తరువాత కూడా ఈ కాస్తంత సమాచారానికే నెలలకొద్దీ సమయం అడుగుతుండడం అనుమానాలను రేకెత్తిస్తోంది. దశాబ్దాల క్రితమే బ్యాంకులు రాతకోతలు వదిలేసి, కంప్యూటర్ల వాడకం ఆరంభిస్తే, డిజిటల్ లావాదేవీల్లో అగ్రస్థానంలో ఉన్న ఓ అతిపెద్ద బ్యాంకు ఎన్నికల బాండ్ల లావాదేవీలకు మాత్రం కాగితాలనే వాడటం ఆశ్చర్యం. మొత్తంగా సుప్రీం ధర్మాసనం తాజా ఆదేవాలతో ఇక వివరాలు వెల్లడించక తప్పదు. తెలుసుకునే హక్కు కూడా దేశప్రజలకు ఉంది.

## హర్యానాలో రాజకీయ చదరంగం

మొదటిపేజీ తరువాయి..

అంబాలాలోని చిన్న గ్రామమైన మిజాపూర్ మజ్రాలో కుటుంబంలో జన్మించారు. ఆయన ముజఫర్‌పూర్‌లో బి.ఆర్. అంబేద్కర్ బీహార్ విశ్వవిద్యాలయం నుంచి. బీఏ, ఎల్‌ఎల్‌బీ డిగ్రీలు పొందారు. అతను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా గతంలో చేరారు. ఆ తర్వాత అతను మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలుసుకుని, అతనిచే ప్రభావితమయ్యారు. ఆ తర్వాత అతను బీజేపీలో చేరి



అంబాలా కంటోన్మెంట్‌లో అధ్యక్షుడితో సహా పార్టీలో అనేక పదవుల్లో పనిచేశారు. నయాబ్ సింగ్ సైనీకి 1996 నుంచి బీజేపీతో అనుబంధం ఉంది. 2002లో భారతీయ జనతా పార్టీ యువమోర్చా, అంబాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2005లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2009లో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా హర్యానా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. సైనీ 2010లో నారాయణ్ గఢ్ నుంచి మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2014లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ క్రమంలోనే 2015లో మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2019లో కురుక్షేత్ర స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నిర్మల్ సింగ్‌పై 3.85 లక్షల ఓట్లతో విజయం సాధించారు. మనోహర్ లాల్ ఖట్టర్‌కు సైనీ అత్యంత సన్నిహితుడు. బీజేపీ సీనియర్ నేత మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మొత్తం క్యాబినెట్ రాజీనామా చేసింది. శాసనసభాపక్ష నేతగా నయాబ్ సింగ్ సైనీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుభాష్ సుధా తెలిపారు. సైనీ పేరును ప్రతిపాదించగా, ఆ మీటింగ్ నుంచి అనిల్ విజ్ వెళ్లిపోయారు. కొత్త క్యాబినెట్‌లో ఆయనకు మంత్రి పదవి దక్కడం అనుమానంగానే ఉన్నది. కేంద్రమంత్రి అర్జున్ ముండా పరిశీలకుడిగా వచ్చారు.

# 16 బీసీ కార్పొరేషన్ల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు. 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు అంశాలపై దాదాపు రెండున్నర గంటలసేపు చర్చించింది. ఈ సందర్భంగా 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, మేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈబీసీలకు రెడ్డి కార్పొరేషన్‌తో పాటు వైశ్య, మైనార్టీ, సంత్‌సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటుకు తీర్మానం చేశారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలోనూ తెలంగాణ కేబినెట్ చర్చించినట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ పేర్లను ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపించాలని మంత్రివర్గం తీర్మానించింది. కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన వారందరికీ తొందరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్ కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలుకు కూడా కసరత్తు చేస్తున్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు అందించాలని తీర్మానించింది. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. సమావేశానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు . ఇందులో భాగంగానే మహిళల కోసం అనేక సంక్షేమా పథకాలను తీసుకొస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటికే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని చెప్పారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నామన్నారు. త్వరలో ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటు చేస్తామా తెలిపారు. ఇక, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్.. ఈ పథకం అమలు కోసం నిధులను విడుదల చేసింది. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలి విడుతలో మొత్తం నాలుగున్న లక్షల ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు కోసం రూ.22,500కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. బిసి, ఎస్సి, ఎస్సి కులాలకు కొత్త కార్పొరేషన్లు, డిఎస్సి 2008 అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణకు రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వంద రోజుల్లో విచారణను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మరో రెండు రోజుల్లో రైతు బంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ పునరుద్దరణ, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్లు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. మరో రెండు రోజుల్లో రైతుబంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్‌తో కమిటీతో విచారణ చేయిస్తారు. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత కోసం 15 అంశాలతో ప్రత్యేక కార్యక్రమం కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులందరం ఒక టీమ్‌గా పని చేస్తున్నామని అన్నారు. మేము ఎన్నికల కోసం నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రజల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే చెప్పినవి చేస్తున్నాం. బావబామ్మర్దులుజాగ్రత్తగా మాట్లాడాలని కేటీఆర్, హరీశ్‌రావులని ఉద్దేశించి అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించాలని అన్నారు. గులాబీ నేతలు రోజూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోం.వారు మాట్లాడకపోతే మేము ఆర్థిక క్రమశిక్షణతో ఉంటాం అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ లక్ష అబద్దాలు చెప్పాడు అని మంత్రి కోమటి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమీర్ అలీఖాన్‌ల పేర్లను కేబినెట్ మరోసారి తీర్మానించింది. హైకోర్టు ఆదేశాలతో ఈ రెండు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపించనుంది. ఇంతకు ముందు కూడా ఈ పేర్లను ఖరారు చేశారు. గవర్నర్ ఆమోదించారు. ఇక ప్రమాణ స్వీకారమే తరువాయి అనుకున్న సమయంలో కోర్టు చిక్కులు పడ్డాయి. ఇప్పుడు మరోసారి వారి పేర్లనే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సిఫారసు చేస్తోంది. హైకోర్టు ఆదేశాల మేరకు కేబినెట్ మరోసారి పేర్లను సిఫారసు చేసింది.

# రైలు పట్టాలపై జీవితం ప్రారంభించా



మొదటిపేజీ తరువాయి..

రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. ఇప్పుడెల ఉందో ప్రజలు గమనించాలన్నారు. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అనుభవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోదీ గ్యారెంటీ' అని అన్నారు. పదేళ్లుగా రైల్వేల అభివృద్ధికి భాజపా ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం రెండు నెలల్లోనే రూ. 11 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేశామని మోదీ పేర్కొన్నారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసి కేంద్ర బడ్జెట్‌లో చేర్చామని.. దీన్ని వల్ల ప్రభుత్వ నిధులు రైల్వేల అభివృద్ధికి వినియోగించేలా తోడ్పడుతుందని అన్నారు. అయోధ్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 350 ఆస్తా రైళ్ల ద్వారా ఇప్పటివరకు 4.5లక్షల మందికి శ్రీరాముడి దర్శనం కల్పించామని అన్నారు.

ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీజెండా ఊపి ప్రారంభించారు. వీటితో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రాబాద్-విశాఖపట్నం, అహ్మదాబాద్-ముంబై సెంట్రల్, మైసూరు-డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పైగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం, లక్నో-డెహ్రాడూన్, కలబురగి - సర్ ఎం విశ్వేశ్వరయ్య, రాంచీ - వారణాసి, ఖజురహో- ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రాయణించనున్నాయి. పూరీనుంచి విశాఖ, సికింద్రాబాద్ నుంచి విశాఖ మధ్య వందేభారత్ పరుగులు మొదలయ్యాయి. అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రెండు సహా మొత్తం 10 కొత్త హైస్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్‌పై మరోసారి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాలు రాజకీయ స్వార్థానికి ప్రాధాన్యం ఇచ్చాయని దేశాభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకు భారతీయ రైల్వే వ్యవస్థే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. దానికి భిన్నంగా పాలన చేస్తున్నట్టు వివరించారు. పలు రైల్వే ప్రాజెక్టు, వందేభారత్ ట్రైన్స్ నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు భరోసా అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పని రైల్వేను ప్రభుత్వ బడ్జెట్‌లో చేర్చడం. దీని వల్ల ఇప్పుడు ప్రభుత్వ నిధులు రైల్వే అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. 10 కొత్త రైళ్లలో రెండు విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో ఏపీ నుంచి వడిచే వందేభారత్ రైళ్లు మూడుకు చేరుకుంది. కొత్త రైళ్లు పూరీ-విశాఖ, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడుస్తున్నాయి. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ 'విశాఖపట్నం మీదుగా రెండు రైళ్లు నడుస్తున్నాయి. ఒకటి పూరీ-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరొకటి సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్. పూరీ-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ' విశాఖపట్నం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు కొత్త రైళ్లను ప్రధానమంత్రి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు వన్ స్టేషన్ వన్ ప్రోడెక్ట్ పేరుతో ఏర్పాటు చేసిన స్టాల్స్ సహా అనేక ఇతర ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. 2010లో ఢిల్లీ నుంచి వారణాసి వరకు మొదటి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. ప్రస్తుతం భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో మొత్తం 41 రైళ్లు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన వర్చువల్ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా రూ.85వేల కోట్ల రైల్వే అభివృద్ధి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్‌లోని "వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్'ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే సీనియర్ ఇంజనీర్ రామచంద్ర సాహు మాట్లాడుతూ.. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడానికి 'వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్' పథకానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్ల ద్వారా అధికారులు ప్రధాని ప్రారంభోత్సవ కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ%ొ%ఇప్పటి వరకు మూడు వందే భారత్ రైళ్లను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల అనుగుణంగా సికింద్రాబాద్ నుంచి విశాఖ కు వందే భారత్ రైలు



నడవడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ లో ఖాజీపేట్ రైల్ కోచ్ ప్రారంభం%ొ%.చర్లపల్లి లో కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రూ 750 కోట్ల పనులతో పున: నిర్మాణ పనులు జరుగుతుందని తెలిపారు. అదే విధానంగా నాంపల్లి లో త్వరలో రూ 350 కోట్ల నిధులతో కొత్త రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా రూ 85 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయని అన్నారు.రైల్వే అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. త్వరలో కోమరవెల్లి కొత్త స్టేషన్ కు శ్రీకారం చుడుతున్నామని అన్నారు. 9 ఏళ్ల పాలనలో దేశంలో వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు.గడిచిన పదేళ్ల పాటు రైల్వే వ్యవస్థ ప్రగతి పథంలో ముందుకు వెళ్లాయన్నారు. జాతీయ బడ్జెట్ లో కేంద్రం రైల్వేకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు మెరుగైన సేవలు అందిస్తున్నాయన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇప్పటివరకు 20 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. 85 వేల కోట్ల రైల్వే అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభిస్తారన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ 90 శాతం పూర్తి అయిందని, త్వరలోనే టెర్మినల్ ను అందుబాటులోకి వస్తుందన్నారు.తెలంగాణలో మొదలయ్యే ఈ భారత్ శ్రేణిలో వందే భారత్ రైలు ఇది నాలుగవది. సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య ఈ ట్రైన్ పరుగులు పెట్టనుంది. అయితే, ఇప్పటికే ఈ రెండు స్టేషన్ల మధ్య నడుస్తున్న వందే భారత్ రైలు 100 శాతం ఆక్యుపెన్సీతో కొనసాగుతుంది. ప్రయాణికుల డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇదే మార్గంలో మరో వందే భారత్ రైలును ప్రవేశ పెట్టారు. రేపటి (మార్చి 13) నుంచి ఈ రైలు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతుంది. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు తొలి సర్వీస్ నడుస్తుంది అన్నమాట. ఇక, మార్చి 15వ తేదీ శుక్రవారం నుంచి సికింద్రాబాద్ - విశాఖ సర్వీసులు ప్రారంభమవుతాయి. ఇవాళ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. ట్రైన్ నంబర్ 20707 సికింద్రాబాద్- విశాఖపట్నం వందేభారత్ రైలు సికింద్రాబాద్‌లో ఉదయం 5.05కు బయల్దేరుతుంది.విశాఖపట్నం మధ్యాహ్నం 1. 50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ట్రైన్ నంబర్ 20708 విశాఖపట్నం - సికింద్రాబాద్ సర్వీస్ మధ్యాహ్నం 2.35 గంటలకు విశాఖలో బయల్దేరి.. రాత్రి 11.20గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అయితే, వందే భారత్ రైలు సికింద్రాబాద్‌లో ఉదయం 5.05కు బయల్దేరి వరంగల్ 6.40, ఖమ్మం 7.45, విజయవాడ 9.10, రాజమండ్రి 11.02, సామర్లకోట 11.45, విశాఖపట్నం 1.50కు బయలుదేరుతుంది. ఒక్కో స్టేషన్‌లో నిమిషం మాత్రమే ఆగుతుంది. విజయవాడలో మాత్రమే ఐదు నిమిషాల హాల్ట్ ఉంటుందని రైల్వే శాఖ తెలిపింది. ఇందులో ఏడు ఏసీ చైర్ కోచ్‌లతో పాటు ఒక ఏసీ ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ఉంటాయి. ఈ రైలులో దాదాపు 530 మంది ప్రయాణం చేయొచ్చు. ఇక, సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రకటించింది.

## ఆధార్ ఉచిత అప్‌డేట్ నమోదు

మొదటిపేజీ తరువాయి..

పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన




వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించ్చుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

## మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

తొలి జాబితాను ప్రకటించాయి. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతుందన్న వార్తల నేపథ్యంలో.. బహిరంగ సభలు నిర్వహించటమే కాకుండా, మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే పనిలో పార్టీలు పడ్డాయి. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ అధిష్ఠానం కూడా మల్కాజిగిరి స్థానానికి ఎంపీ అభ్యర్థిని ప్రకటించింది. ఇప్పటికే ఎమ్మెల్సీగా



ఉన్న శంభీపూర్ రాజును మల్కాజ్ గిరి నుంచి బరిలోకి దించుతూ.. గులాబీ బాస్ కేసీఆర్ ఉత్కంఠకు తెర దించారు. గత కొంత కాలంగా మల్కాజ్ గిరి ఎంపీ సీటును ఆశించిన మాజీ మంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి.. పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించటంతో కేసీఆర్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. 30 లక్షల పైచిలుకు ఓటర్లతో దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గంగా ఉన్న మల్కాజ్‌గిరిపై అన్ని పార్టీలు ఫోకస్ చేశాయి. అయితే.. గతంలో ఆ స్థానంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ఉండగా.. ఇప్పుడు ఎవర్ని బరిలోకి దించాలని కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. మరోవైపు.. బీజేపీ నుంచి మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను పోటీలో దించింది. అయితే.. అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి రెండో సారి మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా గెలవగా.. మల్కాజ్ గిరి ఎంపీ స్థానాన్ని కూడా ఎలాగైనా కైవసం చేసుకోవాలని గులాబీ బాస్ కేసీఆర్.. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. బీజేపీ నుంచి బరిలోకి దిగిన ఈటల రాజేందర్‌ను, కాంగ్రెస్ నుంచి బరిలోకి దించే అభ్యర్థులిద్దరినీ.. ఓడించాలని కేసీఆర్ వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఎమ్మెల్సీగా ఉన్న యువకుడైన శంభీపూర్ రాజును బరిలోకి దించి.. గట్టి పోటీ ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. అయితే.. ఉద్యమకారుడైన శంభీపూర్ రాజు 2001 నుంచి టీఆర్ఎస్‌లో కొనసాగుతుండగా.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన కార్యకర్త నుంచి ఎమ్మెల్సీ వరకు ఎన్నో పదవుల్లో పని చేశారు. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్‌కు చెందిన రాజుకు.. మేడ్చల్- మల్కాజ్ గిరి నియోజకవర్గంలో మంచి ఫాలోయింగ్ ఉండటంతో పాటు మల్లారెడ్డి కూడా సపోర్ట్ చేయటంతో.. ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇవ్వొచ్చని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.

ప్రకటన

LARSEN & TOUBRO LTD యొక్క సర్టిఫికేట్ నం. 116591, 262563, 377511, 468217 కలిగి ఉన్న 300 ఈక్విటీ షేర్లకు సంబంధించిన దివంగత శ్రీమతి నస్రీన్ మహబూబ్ లతీఫ్ పేరు మీద మరియు LARSEN & TOUBRO LTD యొక్క సర్టిఫికేట్ నంబర్లు 116592, 262564, 377512, 468218 కలిగి ఉన్న 90 ఈక్విటీ షేర్లు. ఉమ్మడి పేర్లపై ఉన్న దివంగత శ్రీమతి నస్రీన్ మహబూబ్ లతీఫ్ మరియు దివంగత మహబూబ్ హసన్ లతీఫ్ షేర్ సర్టిఫికేట్లను కోల్పోవడం జరిగింది మరియు కింద సంతకందారు పేర్కొన్న షేర్ల కోసం నకిలీ సర్టిఫికేట్‌లను జారీ చేయడానికి కంపెనీకి దరఖాస్తు చేసుకున్నారు. పేర్కొన్న షేర్లకు సంబంధించి ఏదైనా క్లెయిమ్ ఉన్న వ్యక్తి ఈ తేదీ నుండి ఒక నెలలోపు మా రిజిస్ట్రార్, KFin టెక్నాలజీస్ లిమిటెడ్, సెలీనియం టవర్ B, ప్లాట్ 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ 500 032కి వ్రాయాలి, లేకపోతే కంపెనీ డూప్లికేట్ సర్టిఫికెట్లను జారీ చేస్తుంది.

ఇఫ్ఫత్ షఫీక్ అహ్మదీ
(చట్టపరమైన వారసుడు)

తేది: 12-03-2024

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

NIT No.DB/HD/e-procurement-NIT-08/2023-24 తేదీ: 06.03.2024 ద్వారా వరంగల్ జిల్లాలో 06 పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ కింద ఆన్‌లైన్ టెండర్ ఆహ్వానించబడింది. టెండరుదారులు ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నుండి 13-03-2024 మధ్యాహ్నం 3.00 గంటల నుండి టెండర్ షెడ్యూల్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 20-03-2024 మధ్యాహ్నం 3.30 వరకు. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.inలో చూడవచ్చు.

సం/- జిల్లా R&B అధికారి
(ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) వరంగల్ జిల్లా

DIPR R.O. No. : 2970-DP/CL/ADVT/1/2023-24, Date: 12-03-2024

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు బయలుదేరిన మహిళలు

## ఖానాపూర్ నుండి సికింద్రాబాద్ భారీ బహిరంగ సభకు బస్సు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

నిర్మల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12 ప్రజా జ్యోతి

నిర్మల్ జిల్లా కేంద్రం ఖానాపూర్ నియోజకవర్గం నుండి భారీగా బయలుదేరిన మహిళలు సికింద్రాబాద్ లో లక్ష మంది మహిళలతో సభను ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు బయలుదేరిన ఖానాపూర్ పట్టణ మహిళ లు ప్రత్యేకంగా



మహిళలకు బస్సును ఏర్పాటు చేసి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా

బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు బస్సు ఏర్పాటు చేసి పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ లక్ష మంది మహిళలతో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభ కు ఖానాపూర్ పట్టణం నుండి మహిళలు భారీగా తరలి వెళ్లారని తెలిపారు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేది కగా జరిగే సభలో స్వయం సహా యక మహిళలకు వడ్డీ లేని రుణాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శ్రీ కారం చుట్టబోతు న్నాం'ని అన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ , మెప్మా సిబ్బంది, స్ట్రీట్ వెన్డర్స్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మందమర్రి , మార్చి 12(ప్రజాజ్యోతి) :

మందమర్రి ఏరియా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ సవిత మనోహర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లేడీస్ క్లబ్ మహిళలకు స్థానిక ఎల్లందు క్లబ్ లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ శ్రీవాణి, ట్రెజరర్ కవిత, కమిటీ మెంబర్స్ సుజాత, ఊర్మిళ, సుప్రియ, లేడీస్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై సీఎంకు లేఖ రాసిన మంత్రి పొన్నం ప్రభాకర్

తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను ఫోన్ లో కోరిన మంత్రి

గల్ఫ్ అంశం మంత్రి మండలిలో ప్రస్తావనకు మంత్రి హామీ



నిర్మల్ మార్చ్ 12 ( ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 'గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఎన్నారైల సంక్షేమం' కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిపిసిసి ఎన్నారై విభాగం చైర్మన్ డా. బి.ఎం. వినోద్ కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ విభాగం కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ జెఏసీ ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల, ఏనుగు రమేష్ రెడ్డి మంగళవారం రోజు మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గల్ఫ్ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను మంత్రి ఫోన్ లో కోరారు. తర్వాత సెక్రెటేరియట్ ను సందర్శించిన గల్ఫ్ సంఘాల ప్రతినిధులు సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను, సాధారణ పరిపాలన శాఖ (జిఎడి- ఎన్నారై) శాఖ అధికారి ఇ. చిట్టిబాబు ను కలిసి గల్ఫ్ సంక్షేమం ఫైల్ ను ముందుకు తీసికెళ్లాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గల్ఫ్ కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఒక ప్రత్యేక లేఖ రాశారు. ఈరోజు జరిగే మంత్రి మండలి సమావేశంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని గల్ఫ్ జెఏసి ప్రతినిధుల బృందానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికుల కు సామాజిక భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి అన్నారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నిలిచిపోయాయి

## అదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి 12( ప్రజా జ్యోతి )

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నిలిచిపోయాయని బిజెపి ఎమ్మెల్యే పాయశంకర్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్లో ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు ముఖ్యమంత్రిలను కలిసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదిలాబాద్ లో 2018 లోనే పూర్తి కావాల్సి ఉన్న ఓవర్ బ్రిడ్జ్ మరియు అండర్ బ్రిడ్జ్ పనులు గత టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయని కారణంగా ల్యాండ్ అక్విజేషన్ కాకుండా పనులు నిలిచిపోయాయి అని అన్నారు, ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆదిలాబాద్ లో దాదాపు 50 శాతం ప్రజలు రైల్వే పట్టాలకు అవతలి వైపు నివసిస్తున్నారని నిత్యం రైళ్ల రాకపోకలు పెరగడంతో అటువైపు ఉన్న ప్రజలకు ఇబ్బందిగా మారి గంటల తరబడి రైల్వే ట్రాక్ వద్ద నిలబడి ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు. అత్యవసర సమయంలో అంబు లెన్స్ కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది అని అన్నారు, ఈ విషయమై ప్రస్తుతం ముఖ్యమంత్రి మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి వారిని నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు స్థానిక వ్యాపారస్తులు ఉన్నారు.

# వాజ్ పేయ్ నగర్‌లో ఎమ్మెల్యే, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మార్చి 12, (ప్రజాజ్యోతి):

వాజ్ పేయ్ నగర్ రైల్వే గేటు వద్ద నూతనంగా చేపట్టబోయే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి (ఆర్ యుబి) నిర్మాణం పనుల ప్రతి పాదనలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా అలై న్మెంట్ మార్పులు చేయా లని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మంగళ వారం ఆయన, రైల్వే, రోడ్డు భవనాల శాఖ అధికారులతో కలిసివాజ్ పేయ్ నగర్ రైల్వే గేటు వద్ద పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్ యు బీ ప్రతిపాదనలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు లక్ష్మా రెడ్డి, రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ మూర్తి, డిఈ రవీందర్, ఏఈ రంజిత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,సీనియర్ నాయకు లు బద్దం పరుశురాం, రావుల అంజయ్య, మురుగేష్, రాము యాద వ్, జీకే హనుమంతరా వు, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, అనిల్ కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీం, ఉపేందర్, శ్రీనివాస్, మల్లే ష్ గౌడ్, విఎన్ రాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి అమిత్ షాకు స్వాగతం పలికిన బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ మార్చ్ 12 ( ప్రజా జ్యోతి )

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా హైదరబాద్ లో నిర్వహిం చిన సోషల్ మీడియా వాలంటీర్ల సమావేశం, బూత్ అధ్యక్షుల విజ య సంకల్ప సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హెూం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా కు బెంగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికిన బీజేఎల్పీ నేత నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

# త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి



నేరడిగొండ మార్చి 13 (ప్రజాజ్యోతి ):

మంగళవారం ఎంపీడీవో రాజ్ వీర్ అధ్యక్షతన 32 గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమీక్ష సమావేశంలో ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి పై అనుసరించాల్సిన చర్యల గురించి ఎన్ఆర్ఈజీఎస్ పనులపై మండలంలో గల ప్రతి ఒక్క కూలికి పని కల్పించే విషయమై తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని ఎంపీ ఓ లక్ష్మణ్ తెలిపారు, ఈ సమావేశంలో ఏపీవో వసంతరావు, మిషన్ భగీరథ ఏఈ ఫెరోజ్,ఈజీఎస్ టెక్నికల్ సిబ్బంది, 32 గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రటరీలు, క్షేత్రస్థాయి సహాయకులు,పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మౌలాలి(ప్రజాజ్యోతి):12,



సీఎం ఆర్ ఎఫ్ ను పేదలు సద్విని యోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోష్ మా నగర్ కాలనీకి చెందిన రాజేశ్వరీ గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధ పడుతుంది. స్థానిక బీఆర్ ఎస్ నాయకుల ద్వారా బాధితురాలి ధీనస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమె చేత సీఎం సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్) కి దరఖాస్తు చేయించి, రిఫర్ చేశారు. దీనిని పరిశీలిం చిన సీఎం రేవంత్ రెడ్డి, తన రిలీఫ్ ఫండ్ కింద రూ1,10,000 మంజూరు చేశారు. సంబంధించిన ఎల్ఓసి పత్రాన్ని మంగళ వారం మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాల యం లో లబ్ధిదారురాలు రాజేశ్వరీ కుటుంబ సభ్యు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి రామచందర్ తది తరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలిచేది బీజేపీనే

: ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేఎల్పీ నేత



నిర్మల్ మార్చ్ 12 ( ప్రజాజ్యోతి )

సికింద్రాబాద్ ఇంపీరియల్ గ్రౌండ్‌లో జరిగిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశం, బీజేపీ విజయ సంకల్ప సభ లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్ర బీజేపీ ముఖ్య నేతలంతా పాల్గొన్నారు విజయ సంకల్ప సభలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ....ఈ సారి పార్లమెంట్ ఎన్నికలు అవినీతి, అక్రమాలు, స్కాం లు చేసిన కాంగ్రెస్, రాష్ట్రంలో తొమ్మిదేళ్లు దో చుకుతిన్న బీఆర్ఎస్, పదేళ్లుగా అవినీతి లేని సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి మధ్య జరుగుతున్న ధర్మ యుద్ధంతెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం లక్షల కోట్ల రూపాయల సాయం అందించిందిరాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలిపించి, ప్రధాని మోడీ కి కానుకగా ఇచ్చేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు


# జిల్లా కలెక్టర్ కార్యాలయం లోపల

# అంగన్వాడీ కార్యకర్తల ధర్నా




నిర్మల్ మార్చ్ 12 ( ప్రజాజ్యోతి )

అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలని నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, అంగన్వాడి కేంద్రాలకు ఒక్క పూట బడితో పాటు మే నెల అంతా టీచర్స్ హెల్పర్స్ కు సెలవులు ఇవ్వాలని, పనిచేయని సెల్ ఫోన్లు తిరిగి అప్పగిస్తున్నామని, 24 రోజుల సమ్మె హామీలను వెంటనే అమలు చేయాలని, హెల్పర్స్ పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని మంగళవారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోపల అంగన్వాడి కార్యకర్తలు ధర్నా 3 గంటల పటు ధర్నా చేశారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ మార్చి రెండవ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికహారం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దీని కోసం అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ లోనూ దొంగలు ఆరోపించడం తీవ్రంగా ఖండిస్తున్నాను. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలని అంశాలు సమావేశంలో చర్చించడం లేదు. 48 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు సమావేశంలో చర్చించలేదు. వీటన్నిటిని పక్కనపెట్టి పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ను అవినీతిపరులు రావడం ఆరోపించడం అన్యాయం నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణ వెనక్కి తీసుకోవాలి.గత 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మిగిలిన సమస్యలతో పాటు వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలలో పాటు సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడితో పాటు మే నెల అంతా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. సమ్మె అనంతరం ఈ సమస్య పైన పరిశీలించి పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం మంత్రులు హామీ ఇచ్చారు. ఆ అంశాలను కొత్త ప్రభుత్వానికి సంబంధిత మంత్రి అధికారులకు అనేకసార్లు తెలియజేశారు. ప్రభుత్వ ఈ సమస్యను పరిష్కారం చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ కుటుంబ సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారు. ఆ పనికి ఆటంకంగా ఉన్న అంశాలు పరిశీలించాలని కోరుతున్నాం. అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు ఇచ్చి చాలా సంవత్సరాలు అవుతుంది. అవి పని చేయడం లేదు. స్టోరేజ్ ఫుల్ అయింది. కొత్తగా ఏ పని అనుమతించడం లేదు.24 గంటలు ఆన్లైన్ పని చిన్న ఫోన్ లో చేయడం వల్ల కంటి సమస్యలు పెరిగి కండ్లు కనపడకుండా అవుతున్నాయి. ఆన్లైన్ పని కోసం ఫైవ్ జి డాటా టెక్నాలజీ తో కొత్త ట్యాబ్ ఇవ్వాలని, ఆన్లైన్ పనికి వేతనం పెట్టే షరుతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, రెండో పిఆర్సి లో ఐదు శాతం ఐ ఆర్ ,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్గా అప్డేట్ చేస్తామని జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు, ప్రమాద బీమా,మే నెల సెలవులు ,ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చూస్తామని మిగిలిన సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినది ప్రస్తుత ప్రభుత్వం ఆ హామీ వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లలిత, జిల్లా కోశాధికారి శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు గంగామణి, విజయ, జిల్లా నాయకులు భాగ్యలక్ష్మి, పద్మ వర్ణమాల, స్వరూప, విజయలక్ష్మి, గంగామణి, రాజమణి ,వందన, తులసమ్మ, తదితరులు పాల్గొన్నారు



# నేడు మక్తల్ కు ఉప ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ మంత్రి రాక

– హెలిప్యాడ్, ప్రజా దీవెన సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 12 (ప్రజా జ్యోతి):



భీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన సంగంబండ రిజర్వా యర్ కిందలో లెవెల్ లెఫ్ట్ కెనాల్ కోసం బండరాయి తొలగించే పనులను ప్రారంభించేందుకు ఈనెల 13న బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క,రాష్ట్ర భారీ నీటి పరుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి మక్తల్ రానున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని సంగంబండ రిజర్వాయర్ వద్ద బండ తొలగింపు తోపాటు పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చే సేందుకు అవసరమైన హరిత హెూటల్ ఏర్పాటు ,బో టింగ్ తదితర ఏర్పాట్లపై పరిశీలించి ముంపు బాధితు లతో మంత్రులు మాట్లాడనున్నారు. ఇందుకోసం హైదరాబాదు నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కు మార్ రెడ్డిలు హెలికాప్టర్ లో మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామానికి బుధవారం 10 గంటలకు చేరుకోనున్నారు. ఇందుకుగాను మంగళవారం సంగం బండ వద్ద హెలిప్యాడ్ మరియు ప్రజా దీవెన సభ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు. మంత్రుల పర్యటన సందర్భంగా బహిరంగ సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు తరలిరానున్న నేపథ్యం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు సదుపాయాలను ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షిం చారు. పార్కింగ్,సభాస్థలి, హెలిప్యాడ్ ఏర్పాటుకు గాను ఆయచోట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్లపై ఎస్పీ యోగేష్ గౌతమ్ డిఎస్పి లింగయ్య ,సిఐ చంద్రశేఖర్ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డీఎస్పీ లింగయ్య, స్థానిక సీఐ చంద్రశేఖర్, ఎస్సై వై.భాగ్య లక్ష్మి రెడ్డి , కాంగ్రెస్ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ,జి. గోపాల్ రెడ్డి ,జి.లక్ష్మారెడ్డి,బోయ రవికుమార్, కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదీవెన సభను విజయవంతం చేయండి

-మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 12 (ప్రజా జ్యోతి):

సంగంబండ రిజర్వాయర్ వద్ద లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ బండరాయి తొలగింపు పనులను ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనుల పరిశీలన కోసం రానున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సంగంబండ రానున్నారని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి తెలిపారు. మంగ ళవారం వారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంగంబండ రిజర్వా యర్ బండరాయి పనుల తొలగింపు పనులకు ప్రారంభించిన అనంతరం సంగంబండ వద్ద మక్తల్ ప్రజా దీవెన సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలి పారు .ఈ సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లతోపాటు ఎంపీ అభ్యర్థి సిడబ్ల్యుసి ప్రత్యేకతలు చల్ల వంశీచందర్ రెడ్డి అదేవిధంగా పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరుకారున్నట్లు వారు తెలిపారు. మక్తల్ ప్రజా దీవెన బహిరంగ సభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 12 :

మహిళలలు అన్ని రంగాలలో అంకితభవంతో పనిచేస్తారని, వారికి సముచిత స్థానం కల్పించడంలో ముందుంటామని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ అన్నారు.మంగళవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు మహిళా, శిశు, అభివృద్ధి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్



పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024 యొక్క ప్రధాన థీమ్ 'మహిళల స్వయం ఉపాధికి పెట్టుబడి పెట్టండి వారి అభి వృద్ధిని వేగవంతం చేద్దాం'. ఈ థీమ్ ఆధారంగా కార్యక్రమం నిర్వహి ం చడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లో పురుషులకంటే మహిళలు ముఖ్య పాత్ర పోషిస్తున్నానన్నారు. మహిళా నిపుణులు వివిధ రంగాలలో తమ ప్రతిభను చాటి సమాజానికి మేలు చేయాలన్నారు. ఎన్నికల సమయ ంలోనూ మహిళలు ఎంతో చక్కగా పని చేశారని అన్నారు. అనంతరం జిల్లా మహిళా అధికారులు ఐ.డి.ఓ.సి ఆవరణలో బెలున్స్ ఎగురవేశారు ,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి మరియు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న అధికారిణిలకు మెమెుం టోలు అందజేయడం జరిగింది. జిల్లాలోని కళాశాలల విద్యార్థినులకు అనీమియా పరీక్షలను ఐ.డి.ఓ.సి నందు బాలికలకు అనేమియా పరీక్ష లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ కాంత మ్మ , ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక ,డీడబ్ల్యూవో ఇంచార్జ్ సుధా రాణి ,వెనకబడిన జిల్లా సంక్షేమాధికారి సరోజ ,ఆర్ అండ్ బి ప్రగతి, మత్స్యశాఖ అధికారి షకీలా భాను , మహిళా అధికారిణీలు, మహిళలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సంగంబండలో పాఠశాలలో

# మినీ ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 12 (ప్రజా జ్యోతి):

మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.45 వేల వ్యయంతో ఏర్పాటుచేసిన శుద్ధ మంచినీటి (ఆర్ఓ) ప్లాంట్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. మంగళవారం రోజు మంచినీ టి ట్యాంకును దాత ఫర్టిలైజర్ వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 500 లీటర్ల శుద్ధ మంచినీటిని విద్యార్థులకు అందించేందుకు ముందుకు వచ్చిన ఫర్టిలైజర్ వెంకటరెడ్డిని ప్రత్యే కంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ సేవాభా వాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సొంత ఊర్లో చదువుకున్న పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ వెంకటరెడ్డి వ్యాపార రీత్యా మక్తల్ లో స్థిరపడినప్పటికీ తన సొంత గ్రామం పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్యను పరిష్కరించడం అభినందనీయమని అన్నారు.



ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి సేవా కార్యక్ర మాలను చేపట్టాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఫర్టిలైజర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తాను పది పాఠశాల ల్లో ఆర్ఓ వాటర్ ప్లాంట్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నది తన లక్ష్యమని ఆయన తెలిపారు. విద్యార్థులకు తాగునీటిని అందించడం తనకు ఎంతగానో తృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,నోడల్ అధికారి అనిల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గవినోళ్ళ బాలకృ ష్ణారెడ్డి, జి.లక్ష్మారెడ్డి,జి.గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

మల్దకల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 12 :

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ మూసిన వెంకటేశ్వర్లు పర్యవేక్షించి ప్రశాంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా డి ఈ సి కన్వీనర్ హృదయ రాజు , సభ్యులు పద్మావతి, సృజనలు కూడా తనిఖీ చేశారు. మంగళ వారం ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా రెండవ సంవత్సరం భౌతిక శాస్త్రం మరియు అర్థశాస్త్రం పరీక్షలు జరిగినట్లు ఈ పరీక్షలకు గాను మొత్తం 62 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 60 మంది హాజరైనట్లు ఇద్దరూ (2) గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నరసింహులు, డిపార్ట్మెంటల్ అధికారి సత్యనారాయణ తెలిపారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 12 :

వేసవిలో నీటి ఎద్దడి తలేత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు .మంగళవారం గద్వాల్ పరిధిలోని గోనుపాడు గ్రామంలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడు తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వేసవిలో త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. నీరు వృధా కాకుండా చూడాలని, ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని సూచిం చారు. లీకేజీలు లేకుండా చూసుకోవాలని, తెలిపారు. ఈ సందర్భంగా త్రాగు నీరు, బల్క్ వాటర్ సౌలభ్యత, నీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయితి కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన ఏడు రిజిస్టర్లను, క్లోరోస్కోప్ ద్వారా నీటి స్వచ్ఛతను పరిశీలించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ ఈ జగన్మోహన్, ఈఈ శ్రీధర్ రెడ్డి, డీఈ లు, ఏఈ లు, ఎం.పి.డి. ఓ. ఉమాదేవి, గ్రామ ప్రత్యేక అధికారి శివకు



మార్, ఎంపిఓ చెన్నయ్య, గ్రామ కార్యదర్శి సాలేహ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి మహిళ మృతి



అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) మార్చి 12:

రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన,వెంకమ్మ (45 సం") అనే మహిళ గత కొన్ని సంవ త్సరాల నుంచి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో మంగళవారం ఉద యం 9: 30, నిమిషాల సమయములో కర్నూల్ నుండి హైదరాబాద్ వెళ్లే ట్రైన్ కింద పడి మృతి చెందడం జరిగింది.

# డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

-మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ

వనపర్తి ప్రతినిధి, మార్చి12(ప్రజాజ్యోతి):



డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలో నెల కొన్న సమస్యలను పరిష్కరించేం దు కు కృషి చేస్తానని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ అన్నారు.మంగళవారం వన పర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీని ఆయన సందర్శించారు.కాలనీ మొత్తం తిరిగి సమస్యలను,సౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మంచినీటి సమస్య, డ్రైనేజీ,విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంక్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు.మంచినీటి సౌకర్యం లేక చాలామంది డబుల్ బెడ్రూం ఇండ్లలోకి రావడం లేదని, నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు పరిష్కారమైతే లబ్ధిదారులందరూ ఇక్కడ నివాసం ఉంటారని కాలనీవాసులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనికి స్పం దించిన ఆయన ఈ పనులు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ ను ఇక్కడికి తీసుకొచ్చి ఈ సమస్యలను వారి దృష్టికి తెస్తానన్నారు. చిన్నారెడ్డి వనపర్తికి వచ్చిన వెంటనే సమయం తీసుకుని కలెక్టర్ తో పాటు ఈ కాలనీని సందర్శిస్తామని చెప్పారు.చాలా సమస్యలు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయని వారు వస్తేనే వెంటనే పరిష్కారం అవుతాయని చెప్పారు .దీంతోపాటు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా చేసే విధానంపై కమిషనర్ తో మాట్లాడుతానని, ప్రస్తుతం 3 బోర్లు ఉన్నాయని, ఆ బోర్లకు మోటర్లు బిగించి నీటి సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలా సన్నద్ధం కావాలి

: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 12 :



పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూ ల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మ రం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల నిర్వ హణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఓట రు నమోదు, మార్పులు-చేర్పులకు సంబం ధిం చిన దరఖాస్తుల పరిశీలన,వాటి సత్వర పరిష్కా రం,18 - 19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖా స్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజ ేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహిం చడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమై జేషన్, భద్రతా పరమైన ఏర్పాట్లు తదితర అంశా లను సమీక్షి స్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు.గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యా త్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితా ను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వ హణకు అవ సరమైన సిబ్బందిని ఇప్పటికే నియ మించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాం డమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పిం చలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పిం చవద్దని హితవు పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అధికారులతో మాట్లాడు తూ, జిల్లాలో 18-19 సంవత్సరాలు వయస్సు కలిగిన ప్రతి ఒక్క యువతి యువకులను తప్ప నిసరిగా ఫామ్- 6 ద్వారా ఓటర్ గా నమోదు చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నుండి జిల్లాలో అన్ని కళాశాలల్లో ఓటరు నమోదుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అం దరిని ఓటరుగా నమోదు చేయించాలని సూచి ంచారు. అన్ని గ్రామాలలో పంచాయతీ సెక్రట రీల ద్వారా టామ్ టామ్ నిర్వహించి ఏ ఒక్కరు కూడా తప్పిపో కుండా యువతను ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించా రు.వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి ఎంపీ రమేష్ బాబు, ఈడియం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఐజ మండల పిర్యాదిదారులు నేడు నేరుగా సంప్రదించి తమ పిర్యాదులను అందజేయవచ్చు : జిల్లాఎస్పీ రితిరాజ్

ఆలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) మార్చి 12 :



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ పట్టణస్తులు మరి యు చుట్టూ గ్రామాల ప్రజలు తమ సమ స్యలను తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రాలేని వారు మరియు పిర్యాదులు పరి ష్కారం కాలేదని బావించిన వారు,ఇతర బాధితులు ఎవరైన ఉంటే బుదవారం ఐజ పోలీస్ స్టేషన్ లో నేరుగా తమను సంప్రదించవచ్చు అని జిల్లా ఎస్పీ రితి రాజ్,ఐజ మండల ప్రజలకు తెలియజేశారు. పిర్యాదు దారులకు మరింత చేరువగా ఉండాలనే ఉద్యేశంతో రేపు అనగా బుదవారం రోజున ఐజ పోలీస్ స్టేషన్ ను సంద ర్శించనున్న సందర్భంగా అక్కడి ప్రజలకు తమను కలుసుకునేందుకు అందుబాటులో ఉంటానని. ఎవరైన తమ సమస్యలను తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రాలేని వారు మరియు తమ పిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన వారు, ఇతర బాధితులు ఎవరైన నేరుగా బుధవారం మధ్యా హ్నం 02:00 గంటల తరువాత తమను కలుసుకొని వారి సమస్యలను తెలియజేయవచ్చు అని ఎస్పీ తెలిపారు.

# మంత్రుల పర్యటన కోసం భారీ బందోబస్తు



:జిల్లా ఎస్పీనారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ యోగేష్ స్థానిక ఎమ్మెల్యే తో కలిసి సభ స్థానాన్ని పరిశీలించారు. మంత్రులు దిగే హెలిపాడ్ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రులు సంఘం బండ రిజర్వాయర్ వద్ద ఉన్న 4 00 మీటర్ల బండను తొలగించేందుకు ఆదేశాలు ఇస్తారని అనం తరం ప్రజా దీవెన సభలో పాల్గొంటారని ఈ నేపథ్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐఎస్ఐలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో అంధకారంలో కొంకలోని పల్లి : సిపిఐ

కొంకలోనిపల్లి : అధికారుల నిర్లక్ష్యంతో కొంకలోనిపల్లి లో విద్యుత్ దీపాలు లేక అంధకారం అలముకుందని, పలు సమస్యలు ఉన్నా పట్టించుకోవటం లేదని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్ విమర్శించారు. కొంకలోనిపల్లి లో సమస్యలను పరిశీలి



ంచిన అనంతరం వారువిలేకరులతో మాట్లాడారు. ఊళ్లో చీకటి వల్ల దొంగ తనాలు జరిగే అవకాశం ఉందన్నారు. దోమల బెడద ఎక్కువైందని ఫాగింగ్ చేయాలన్నారు. మురుగు కాలువల లో బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లడం లేదన్నారు. తాగునీటి ఎద్దడి ఉందన్నారు. గ్రామ కార్యదర్శి పట్టించు కోవ డంలేదని, పంచాయతీ స్పెషలాఫీసర్లు కలిసి సమస్యలు విన్నవిం చేందుకు ఎంపీడీవో ఆఫీస్ కు వెళ్లిన కలవడం లేదని, ఊరికి కూడా సరిగా రావటం లేదన్నారు.వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేదంటే గ్రామపంచాయతీ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు అంజి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# కలిసి పనిచేస్తాం..



* కాంగ్రెస్ నాయకుడు ద్రసు నాయక్

**మరిపెడమార్చి12 (ప్రజా జ్యోతి) :** ప్రజాదరణ ఉన్న నేతలను కాంగ్రెస్ స్వాగతం పలుకుతుందని, తమకు అన్ని విధాల సహకరించిన కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి పార్టీలోకి వస్తే కలిసి పని చేస్తామని తాళ్ల ఊకల్ కాంగ్రెస్ నాయకుడు ద్రసు నాయక్, ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల్లో ఆదరణ ఉన్న నేతలను తామెప్పటికి స్వాగతిస్తామని, గతంలోనూ తమకు అన్ని విధాలా సహకరించిన శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రాకను స్వాగతిస్తామన్నారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకులు కావాలని తమ నాయకులను రెచ్చగొడుతూ అసంబద్ధ స్టేట్ మెంట్ ఇచ్చేలా చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందన్న అక్కసుతోనే బీఆర్ఎస్ నేతలు కొందరు కలిసి జనాదరణ ఉన్న నేతలు తమను కలువకుండా అడ్డుపడుతున్నారని, పరోక్ష ఆరోపణలు సోషల్ మీడియా ద్వారా వైరల్ చేస్తూ కాంగ్రెస్ నేతలను రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయివరకు కలిసి వచ్చే వారిని కూడగట్టుకుని ముందుకు సాగుతుందన్నారు. తాళ్ల ఊకల్ గ్రామంలో అన్ని విధాల సహకరిస్తున్న సీనియర్ నాయకుల పట్ల తమకు విశ్వాసం ఉందని, వారితో తమకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. తమ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాటే శిరోధార్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యకర్తల ఆకాంక్షలు, ప్రజా పాలన అందించేందుకు వీలుగా అన్ని నిర్ణయాలుంటాయని స్పష్టం చేశారు.

## గుండు వెంకటరమణ మరణం కళారంగానికి తీరని లోటు



**జనగామ (కొడకండ్ల), మార్చి 12, ప్రజాజ్యోతి :** ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు గుండు వెంకటరమణ మరణం కళారంగానికి తీరని లోటు అని పలువురు కవులు కళాకారులు పేర్కొన్నారు. మంగళవారం జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు గుండు వెంకటరమణ అశ్రునివాళి కార్యక్రమంలో పలువురు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా, వ్యాఖ్యాతగా, కళాకారుడిగా, గాయకుడిగా, నటునిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం స్వంతం చేసుకున్నారని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా అన్ని రంగాలలో తన అస్తిత్వాన్ని చాటిన గుండు వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా కవి లగిశెట్టి ప్రభాకర్ గుండు వెంకటరమణ పై రాసిన కవితను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్యవేదిక జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, డాక్టర్ వేముల సదానందం, చాపల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 39 కోట్లతో తొర్రూరు మున్సిపల్ బడ్జెట్



**తొర్రూరు, మార్చి 12 ( ప్రజా జ్యోతి ):** తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 2024-25 కు సంబంధించిన బడ్జెట్ చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేను కమిషనర్ పాలకవర్గం పూల బొకేతో స్వాగతించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి పాల్గొన సమావేశములో 2024- 25 సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలకు సంబంధించిన నివేదికను సమావేశంలో కమిషనర్ శాంతికుమార్ ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలాగే వార్డ్ ల వారిగా వచ్చే ఏడాది పాటు అభివృద్ధి పనులపై కూడా పాలకమండలితో చర్చించారు. 39 కోట్ల 19 లక్షల బడ్జెట్ను ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యేవిధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలన్నారు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది కూడా తక్కువగా ఉండటం వల్ల శానిటేషన్ సిబ్బందిని పెంచుటకు గవర్నమెంట్ కు సిఫార్సు చేస్తానన్నారు. రానున్న రోజుల్లో తొర్రూర్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా, తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపా, దారావత్ సునీతజైసింగ్, నరుకుటి గజానంద్, దొంగరి రేవతి శంకర్, కర్నె నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, కోఆప్షన్ సభ్యులు, గుండాల యాకాంత నరసయ్య, మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్, అకౌంటెంట్ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణి

* విద్యను ఆయుధంగా చేసుకొని ప్రపంచాన్ని ఏలాలి
* ఉత్తమ ఫలితాలు సాధించాలి- ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) వాంకుడోత్ గోపీనాథ్



**గూడూరు మార్చి 12 (ప్రజా జ్యోతి )** గూడూరు మండలంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (ZP HS) పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాంకుడోత్ గోపీనాథ్ తన సొంత ఖర్చుతో పరీక్ష రాయడానికి గాను ఫ్యాడ్ లను పంపిణీ చేయడం జరిగింది.గూడూరు మండలంలో ఉన్నటువంటి జడ్పీఎస్ఎస్ బాయ్స్ గూడూరు జడ్పీఎస్ఎస్ గర్ల్స్ గూడూరు జడ్పీఎస్ఎస్ అయోధ్య పురం జడ్పీఎస్ఎస్ మచ్చర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష రాయడానికి ఫ్యాట్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని గోపీనాథ్ అన్నారు. పరీక్షలు అంటే ఎవరు కూడా భయపడకూడదని ఉత్తమ ఫలితాలను సాధించి గూడూరు మండల పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని అదేవిధంగా మీ ఫలితాలతో తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూడాలని అన్నారు.నావంతుగా నాకు తోచిన రీతిలో నిరంతరం పిల్లల విద్యాభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారుఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం ఎన్ ఓ గూడూరు చీర బిక్షపతి సార్, గూడూరు గర్ల్స్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుజాత మేడం, హాయ్ ఉదయపురం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవికుమార్ సార్ మాచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మంగీలాల్ సార్ మరియు తీగల వేణి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఫరూక్ సార్ లతోపాటు అన్ని పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని గోపీనాథ్ ను అభినందించారు.

## అమిత్ షా సభకు తరలి వెళ్ళిన బీజేపీ శ్రేణులు



**తొర్రూరు, మార్చి 12 ( ప్రజా జ్యోతి )** బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహా సమ్మేళనం కు తొర్రూరు మండలం నుంచి పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది. బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ స్థానిక అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ అధ్యక్షులు క్షేత్ర స్థాయిలో కీలక పాత్ర పోషించి పార్టీ గెలుపునకు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.పోలింగ్ బూత్ స్థాయి లో ప్రజలతో మమేకమై, కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించి ప్రజలను బీజేపీ వైపు ఆకర్షితులయ్యే విధంగా కృషి చేసేందుకు ఈరోజు కేంద్ర హోంశాఖ మంత్రి వర్యులు అమిత్ షా పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి కార్యకర్తల కు దిశా నిర్దేశం చేశారు అని తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రదాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, రాష్ట్ర, జిల్లా, మండల,శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ మోర్చాల భాద్యులు మరియు బూత్ కమిటీ అధ్యక్షులు అలిసేరి రవిబాబు, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్,గంధం రాజు,వినయ్ శర్మ, నూకల నవీన్, పప్పుశెట్టి సంతోష్, శ్రీనాథ్,సందీప్, శ్రీనివాస్, కొండ యాకన్న , గుండా సురేష్, గట్టు రాంబాబు, భషీర్, హరీష్ నాగేష్,సాయి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

*ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ శాసనసభ్యులు డా.మురళి నాయక్ మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యం, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి సి. దామోదర రాజనర్సింహ ను కలసి మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఉన్నా సమస్యలు పరిష్కారానికై జిజిహెచ్‌లో మెరుగైన సేవలను పొడిగింపు కోసం 5.డయాలసిస్ యూనిట్లు, జిజిహెచ్ కి పరికరాలు మరియు ఫర్నిచర్ సరఫరా, ఏర్పాటు చేయాలని, ఆరోగ్యశ్రీకి సంబంధించి పెండింగ్‌లో మొత్తం రూ. 98,25,760/- జిజిహెచ్ కు చెల్లింపులు మంజూరు చేయించాలని మంత్రికి పలు సమస్యలను గురించి వివరించి, వీటిని త్వరగా పరిష్కరించేలా చూడమని కోరారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే గండ్ర పర్యటన

* కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపెల్లి రాజు



**మొగుళ్లపల్లి, మార్చి 12 ప్రజాజ్యోతి:** మొగుళ్లపల్లి మండలంలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట, అంకుశపూర్, మెట్టుపల్లి, పెద్దకొమటిపల్లి గ్రా మాలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపెల్లి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు

## బాధిత కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం



**కొడకండ్ల / జనగామ, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని ఎర్రగడ్డ ఎరుకల కాలనీకి చెందిన పల్లకొండ కృష్ణ తల్లి పల్లకొండ రామక్క మంగళవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల పట్టణ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు ధర్మారపు బిక్షపతి. మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, మండలం ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు రాయపురం ఉప్పలయ్య. జనగామ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడెల్లీ సోమశేఖర్, సీనియర్ నాయకులు దేశగాని కుమారస్వామి, గొల్లపల్లి దేవేందర్, తదిరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు క్యాలెండర్ ఆవిష్కరణ



**రఘునాథపల్లి, మార్చ్ 12 ( ప్రజాజ్యోతి)** జనగామ జిల్లా మాల మహానాడు 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని జడ్పీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్పిటిసి బొల్లం (మణికంఠ)అజయ్ ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎస్సై బొల్లం వినయ్ కుమార్, స్టేషన్ ఘనపూర్ ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య చేతులమీదుగా 2024 మాల మహానాడు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, ఐ ఎన్ సి జేబీఎం జిల్లా చైర్మన్ ఎడ్ల భాస్కర్ మాల మహానాడు నాయకులు గునిగంటి శేఖర్, గునిగంటి నరేష్ రాసమల్ల మల్లేష్, గడెం శివ, రాసమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసులు నమోదు

**చిట్యాల( ప్రజా జ్యోతి )మార్చి 12,** ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని చైన్ పాక గ్రామ శివారులో వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇసుక లోడుతో వస్తున్న ఐదు ట్రాక్టర్లను ఆపి వివరాలు తెలుసుకోగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఐదు ట్రాక్టర్ల పై డ్రైవర్ ఓనర్లు అజ్మీర్ నందు నాయక్, మేకల స్టాలిన్, తాళ్ల పెల్లి స్వామి, భీముని మహేందర్, దానవీన మహేందర్, బండి కిరణ్, గట్టు శ్రావణ్, జంగిటి కార్తీక్, బండి విష్ణు లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీలలో ఎ ఎస్ఐ ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ జె శ్రీధర్, ఎస్ సిద్ధార్థ, ఏ నవీన్, ఎండి అస్లాం జానీ, జి లింగన్న పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి సస్పెన్షన్

**గూడూరు మార్చి12 (ప్రజా జ్యోతి)** మహబూబాద్ జిల్లా గూడూరు మండల లో టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తున్న కొంతమందిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు మండల బారాస పార్టీ అధ్యక్షుడు వెంకట్ కృష్ణారెడ్డి తెలిపారు. కాగా సస్పెన్షన్ అయిన వారిలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మణరావు బోడ భాస్కర్ కుందూరు శోభన్ రెడ్డిలను పార్టీ నుండి సస్పెన్స్ చేస్తున్నట్టు తెలిపారు.

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా కర్రీ నాగేంద్రబాబు



**మంగపేట,మార్చి12(ప్రజా జ్యోతి):** నూతన తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం లో భాగంగా ములుగు జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రాజుపేట గ్రామానికి చెందిన కర్రీ నాగేంద్రబాబు ను ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆ ర్డినేటర్ గా రాష్ట్ర కోఆర్డినేటర్ పట్టెం నవీన్ కుమార్ నియ మించడం జరిగింది.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌ని సన్మానించిన టియుడబ్లుజే జిల్లా కమిటీ



**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి మార్చి 12.** మంగళవారం రోజున హైదరాదు లోని దేశోద్దారక భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐ.జే.యు రాష్ట్ర కమిటి అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన చేపట్టిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ లో ముఖ్య అథిదిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు పుష్ప గుచ్చం అందించి శాలువా తో సత్కరించడం జరిగింది.అనంతరం టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ హాలీ గారిని సత్కరించారు.అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీనివాస్ రెడ్డి గారికి వివరించి, జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డులు వెంటనే అమలయ్యే విధంగా చూడాలని ,జర్నలిస్టుల పైన దాడులు జరగకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు.ఇళ్ల స్థలాలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జర్నలిస్ట్ కు ఉపయోగపడే హెల్త్ కార్డులను తీసుకొస్తామని సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి గారికి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్ ,టెమ్జు జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, బత్తుల మల్లేషం మరియు ఇతరులు హాజరయ్యారు.

## తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు పరీక్ష సామాగ్రి అందజేత

**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 12,** మండలంలోని చల్లగాడి గ్రామానికి చెందిన కూనాడి ప్రభాకర్ రెడ్డి వారి తండ్రి అయిన కి. శే లు కూనాడి వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు. ఎగ్జామ్ ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులుఅందజేశారు. వారితోపాటు దుస్స జనార్ధన్ ( తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ ), దొండ్ల భాస్కర్ రెడ్డి ( వరంగల్ జిల్లా మాజీ పి పి ), గట్ల విజయపాల్ రెడ్డి ( ఎక్స్ ఏ జి పి హైకోర్టు ఆంధ్ర ప్రదేశ్ ) లో ఉన్నారు అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం నుండి మంచి క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో చదవితే గ్రామానికి,గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం ఝాన్సీ రాణి,ఉపాధ్యాయులు ఇ జంపయ్యా, సమ్మయ్యా, రహీం భాష, లక్ష్మీపతి,సుధాకర్,శ్రీదేవి, స్వరూప రాణి, గీత, జ్యోతిర్లత, పర్జన, సరిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గాయపడ్డ కార్యకర్త ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, మార్చి 12, ( ప్రజా జ్యోతి ):
ఘర్షణ లో గాయపడి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దామరచర్ల మండలం గణేష్ పహాడ్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ రమావత్ సైదు నాయక్ ను మంగళవారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పరామర్శించారు.మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళా ప్రదర్శన విషయంలో రెండు వర్గాలకు జరిగిన గొడవలో



సైదు తలకు గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కి తీసుకొచ్చారు.సైదు నాయక్ ఆరోగ్య యోగక్షేమాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ ఘటనకు కారణమైన వారిని చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ అధికారులను కోరారు. ఎవరికైనా ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని కోరారు. వారి వెంట జెడ్పీటీసీ ఆంగోతు లలిత హాతిరం నాయక్, మాజీ సర్పంచ్ లు, గ్రామ పెద్దలు,మాజీ వార్డు మెంబర్ లు, వైద్యులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

ఆలేరు, మార్చి 12, (ప్రజాజ్యోతి): ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు అన్నారు. ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు వేసవికాలంలో వారు పడుతున్న ఇబ్బందుల గురించి టెక్నికల్ అసిస్టెంట్ వై వి రావుకు తెలియజేశారు. కూలీలకు త్రాగునీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని, వారానికి ఒకసారి పని చేస్తున్న స్థలం మార్చాలని గుర్తు



చేశారు. వారి స్వస్థలం నుండి పనిచేస్తున్న స్థలానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున వారికి ప్రయాణభత్యాలు ఇవ్వాలని, పెరుగుతున్న జర కనుగొనక వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ వై వి రావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, తమ చేతిలో ఏమీ లేదని, ఉపాధి హామీ కూలీల డిమాండ్స్ తెలిపితే వాటిని ప్రభుత్వం దృష్టికి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మిట్ట శంకర్, ఏర్రోజు చంద్రయ్య, సూర మల్లమ్మ, ముప్పిడి భారతమ్మ, చెక్కిళ్ల లక్ష్మి, చెక్కిళ్ల రామ మిట్ట మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

### బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం మండల అధ్యక్షుడు పల్లపు తిరుమలేష్

నడిగూడెం, మార్చి 12, ప్రజా జ్యోతి :
మండల వ్యాప్తంగా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు లో పేరు నమోదు చేయాలని నడిగూడెం బిల్డింగ్ వర్కర్స్



యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం మండల అధ్యక్షుడు పల్లపు తిరుమలేష్ అన్నారు. మంగళవారం రోజున జరిగిన కమిటీ సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ ప్రతి కార్మికునికి గత ప్రభుత్వ హామీ మేరకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వెల్ఫేర్ బోర్డులో నవోదయ ప్రతి కార్మికునికి పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సాయం అందించాలని వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల కోసమే ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి ఉపెందర్, గోలివీర బాబు, మహిముద్, వల్లేపు శ్రీనివాస్, మల్లెల వెంకన్న, గుంజ పెద్ద వెంకన్న, గుంజ తిరుమలేష్, వీర స్వామి, మురళి, ప్రసాద్ ,సోమయ్య అంజి, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నడిగూడెం, మార్చి 12 ,ప్రజా జ్యోతి:
ఆకట్టుకున్న పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు ఆటపాటలు పదో తరగతి



విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ బుస్సా సులోచన కోరారు. మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్యాలు, ఆటలు ఆకట్టుకున్నాయి . పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు తమ అనుబంధాలను విద్యార్థులతో పంచుకున్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, రమ్య ,హర్ష, వీరయ్య ,సైదులు, వైదేహి రజియా, భాగ్యలక్ష్మి, హనీఫా, మల్లికా, ఉష, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దంటూ నిరాహార దీక్ష, ర్యాలీ

మిర్యాలగూడ, మార్చి 12, ( ప్రజా జ్యోతి ):
అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్న ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవద్దంటూ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంటు రమేష్ ఆధ్వర్యంలోమంగళవారం పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ముందుగా హనుమాన్ పేట



ఫ్లైఓవర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా రాజీవ్ భవన్ కు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో శిబిరం ఏర్పాటు చేసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలుగా, సర్పంచ్ ఎంపీటీసీలుగా గెలుపొందిన వారు పార్టీకి నమ్మకద్రోహం చేసి అధికార దాహంతో టిఆర్ఎస్ పార్టీలో చేరారు అన్నారు. ఆపై దశాబ్ద కాలంగా కార్యకర్తలపై అనేకరకాల వేధింపులు దౌర్జన్యాలకు పాల్పడ్డారని, అక్రమ కేసులు కూడా పెట్టి హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అన్ని రకాల కుయుక్తులు చేస్తున్నారని ఈ చర్యలను నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలంతా తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు.



కార్యకర్తల మనోభీష్టం మేరకు అధిష్టానం ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ లోకి తీసుకోవద్దంటూ అల్టిమేటం జారీ చేయాలని, అప్పటివరకు నిరాహార దీక్ష విరమించబోనని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, సైదిరెడ్డి, పోలగానే వెంకటేష్ గౌడ్, వెంకన్న, వీరయ్య, నగేష్, సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, లక్ష్మమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి ధ్వజస్తంభం, ఇత్తడి తొడుగు, స్వామివారికి వెండి ఆభరణాల భాహుకరణ

కోదాడ టౌన్ మార్చి 12( ప్రజా జ్యోతి)
కోదాడ : కోదాడ పట్టణంలోని కోదండ రామాలయంలో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి ( శివాలయం) వారి ఆలయ ధ్వజస్తంభమును దానికి ఇత్తడి తొడుగులు, స్వామివారికి వెండి ఆభరణాలను శ్రీ కోదండ రామచంద్ర స్వామి దేవాలయ ధర్మకర్త నాగు బండి రంగాకు అందజేసినట్లు దాతలు శారద రాజశేఖర్ వారి కుమారులు సూర్యవంశీ శివ దత్తులు తెలిపారు. కోదాడ పట్టణంలో ప్రతిష్ట మహోత్సవం జరుపబోతున్న కోదండ రామాలయం లో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి వారి ఆలయానికి ఆలయ ద్విజ స్తంభం, ఇత్తడి తొడుగు స్వామివారికి వెండి ఆభరణాలను గన్నవరపు శారద రాజశేఖర్ లు కోదండ రామాలయ ప్రతిష్ట ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయ పునర్ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయ పునర్ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ప్రతిష్టాపన మహోత్సవంలో ఈ ప్రాంత ప్రజలందరూ



పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులు పైడిమరి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణ రావు, గరిడేపల్లి లక్ష్మణరావు,పందిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు భూమిని అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### వక్ఫ్ బోర్డు సీఈఓ,డి ఎస్ పీ ఖాజా మొయినొద్దీన్

భువనగిరి,మార్చ్ 12(ప్రజాజ్యోతి)
వక్ఫ్ బోర్డు భూమిలో అక్రమంగా నిర్మాణాలుచేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు తొలగించాలని



వక్ఫ్ బోర్డు సీఈఓ కు ఫిర్యాదు చేసిన వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి జిల్ల అధ్యక్షులు ఇంతియాజ్ ఇస్తియాక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని పాషాహి ఆశు రా□నా,పీర్ల కొట్టానికి చెందిన వక్ఫ్ బోర్డు భూమి పట్టణంలోని భారత్ టాకీస్ ఎదురుగా గల 963 సర్వే నెంబర్లు ఎకరం,18 గుంటల ఉన్నది.అందులో కొందరు అక్రమంగా,నిరుపేద ముస్లిం మైనార్టీల కు వక్ఫ్ బోర్డు భూమి లీజ్ కు ఇప్పి స్తామని,వక్ఫ్ బోర్డు,అధికారుల పేరుతో ఒక్కొక్కరి నుండి సుమారు3 లక్షల రూపా యలు,నుండి 6లక్షల వరకు కొందరు,ల్యాండ్ గ్రాబర్స్ వసూలు చేశారని,పేద వారికి వక్ఫ్ బోర్డు ద్వారా లీజ్ లెటర్లు, వచ్చాయని ప్రచారం చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ వక్ఫ్ బోర్డు సీఈఓ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ భువనగిరి పట్టణం లోని సర్వే నెంబర్ 963లో ఎవ్వరికి పట్టాలు మంజూరు చేయడం లేదని ఒక వేల దొంగతనం గా పట్టాలు పొందితే అట్టి అక్రమ పట్టాలను క్యాన్సల్ చేయడం జరిగిందని, వారు అన్నారు.ఒకవేళ అక్రమంగా ఎవరైనా వక్ఫ్ బోర్డు భూములలో ప్రవేశించి కబ్జాలకు పాల్పడితే వారిపై వక్ఫ్ ఆక్ట్ 1995 ప్రకారం కఠిన చర్యలు తీసుకొని పోలీస్ కేసులు నమోదు చేయిస్తామని అన్నారు.

## కామ్రేడ్ విక్రమన్న 31వ వర్ధంతి సభ

ఆలేరు, మార్చి 12, (ప్రజాజ్యోతి):
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ విక్రమన్న(మందడి సత్తిరెడ్డి) 31వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో విక్రమ్ అన్న చిత్రపటానికి సిపిఐ ఎమ్మెల్యే నాయకులు పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్ మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన విక్రమన్నను 93 మార్చి 12న పీపుల్స్ వార్ గ్రూపుకు చెందిన అరాచక శక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోయాడని, చివరి క్షణం వరకు విప్లవం కోసం జీవించిన విక్రమ్ అన్న ప్రజల విముక్తి ధ్యేయంగా పోరాడుతూ దున్నేవారికి భూమి లక్ష్యంగా సాగిన మహా విప్లవ పోరాటంలో ప్రజలను భాగస్వాములు చేశాడని, జీర్ణించుకోలేని అరాచక శక్తులు ఆయనను అంతమొందించారని ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ విక్రమ్ అన్న విప్లవ ఆశయాన్ని సాధించగలమని దృఢమైన సంకల్పంతో మరింత బాధ్యత పట్టుదలతో ముందుకు సాగిపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఒగ్గు మల్లయ్య, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ సీత, ఏ ఏ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చీర బోయిన రాజయ్య, బేజాడి కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, ప్రజా సంఘాల




నాయకులు తమ్మడి అంజయ్య, చీర బోయిన కొమరయ్య, ఇక్కిరి కుమార్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, బడికే ఉ పేందర్, ఊరాడి రామచంద్రు, కుర్రి మార్కండేయ, దారా యాదగిరి, కుండే బీరు మల్లయ్య, ఆర్ ఉదయ్, శికిలం వెంకటేష్, సుంచు రాములు తదితరులు ఉన్నారు.

## వక్ఫ్ భూములను పరిరక్షించాలని వక్ఫ్ బోర్డు సీఈఓకు వినతి

ఆలేరు, మార్చి 12, (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన వక్ఫ్ భూములను భూ కబ్జాదారులు ఆక్రమించుకున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి అబ్బాస్ నేతృత్వంలో మంగళవారం వక్ఫ్ బోర్డు సీఈవో ఎండి ఖజామొయినుద్దీన్ కు వినతి పత్రం అందజేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ ఆలేరు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ భూములను కొంతమంది రియల్టర్లు ఆక్రమించుకున్నారని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేపట్టామని, ముస్లింల సామూహిక అవసరాలకు కేటాయించిన భూములను జిల్లా పరిధిలో భువనగిరి పట్టణం, చౌటుప్పల్, రామన్నపేట, తుమ్మలగూడెం, కొలనుపాక, యాదగిరిగుట్ట, బీబీనగర్, డి నాగారం ప్రాంతాలకు చెందిన వందల ఎకరాల భూములు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ వక్ఫ్ బోటు సీఈఓ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి జహంగీర్, కో కన్వీనర్ షేక్ హమీద్ పాష, ఎస్ కే లతీఫ్, యూసుఫ్ అలీ, ఎండి గౌస్, ఆవాజ్ హైదరాబాద్ పట్టణ నాయకులు ఎస్కే సత్తార్ తదితరులు ఉన్నారు.



## మంత్రి సహకారంతో మండల పరిషత్ కార్యాలయం ఆధునికరణ

హుజూర్ నగర్ మార్చి 12 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆధునికరిస్తున్నట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం



పట్టణంలోని మండల పరిషత్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని ఆరోపించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. మండల పరిషత్ కార్యాలయాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావణ్య ఎంపీటీసీలు వల్లభనేని విజయలక్ష్మి, కాశమ్మ , అరుణ్ కుమార్ దేశముక్ ,దొంగరి సత్యనారాయణ, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి వీరనాగిరెడ్డి నర్సిరెడ్డి, కవిత, ప్రసాదు. పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే కు వినతి

మిర్యాలగూడ,మార్చి 12, ( ప్రజా జ్యోతి):
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడక్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఆరు ఏడు నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరారు. రోజంతా చాకిరి చేసిన కనీస వేతనాలు అమలు కావడం లేదని గ్రామపంచాయతీలో కార్మికులను పెంచి తమ వేతనంలో కోత విధిస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రమాదం జరిగినప్పుడు 10 లక్షల రూపాయలు పరిహారం అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు అవసరమైన యూనిఫాం, బూట్లు, పరికరాలు సరఫరా చేయాలన్నారు.ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఘర్షణకు పార్టీ రంగు పూయడం భావ్యం కాదు... కొందరు పని కట్టుకొని కాంగ్రెస్ పార్టీని బద్నాం చేస్తున్నారు

### – నాగు నాయక్,సిద్దూ నాయక్

మిర్యాలగూడ, మార్చి 12, ( ప్రజా జ్యోతి ):
మద్యం మత్తులో వ్యక్తిగత ఘర్షణలకు పాల్పడి, వాటికి రాజకీయ రంగు పొలముతో కాంగ్రెస్ పార్టీని బదనాం చేయటం భావ్యం కాదని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొర్ర నాగు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్ధు నాయక్ లు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా



దామరచర్ల మండలంలోని గణేష్ పహాడ్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా తాజా మాజీ సర్పంచ్ భర్త రమావత్ సైదు నాయక్ మద్యం మత్తులో కొంతమందితో ఘర్షణ పడ్డారని, ఇరు వర్గాలకు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. కాగా రెండు రోజుల తర్వాత జడ్పిటిసి భర్త హాథిరాం నాయక్ ప్రోద్బలంతో ఆ గొడవకు రాజకీయ రంగు పులిమి కాంగ్రెస్ నాయకులు దాడి చేశారంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోయామన్న ఒత్తిడిలో కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీపై అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ఆరు గ్యారెంటీ పథకాలతో అభివృద్ధి బాటలో తీసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. పదేళ్లపాటు పార్టీని అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి చిట్టాను త్వరలోనే బయటపెడతామని, కచ్చితంగా వారికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని ధనావత్ సిద్దు నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రంజాన్ మాసం కొరకు ముస్తాబయిన మస్జిద్‌లు

– నేటి నుండి కఠోర ఉపావాస దీక్షలు ప్రారంభం

– సోమవారం నుండే గల్ఫ్ దేశాల్లో రోజాలు ప్రారంభం





**నందిపేట్ ప్రజాజ్యోతి (షేక్ గౌస్)** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాస కఠోర ఉపవాస దీక్ష (రోజా) పాటించి మస్జిద్ లలో ప్రార్థనాలకు వచ్చే వారి కొరకు నూతన రంగులు వేసి ఆహ్లాదకరముగ మస్జిద్ లు ముస్తాబు అయినాయి. సోమవారం సాయంత్రం నెలవంక (చంద్రుడు) కనిపియ్యగానే రంజాన్ మాసంలో మాత్రమే చదివే తరావి నమాజుతో రంజాన్ మాసాన్ని స్వాగతం పలికడానికి ముస్లిం ప్రజలు సిద్దమైనరు. ఉదయం సహెరి సాయంత్రం ఇఫ్తార్ చేస్తూ రంజాన్ కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తారు. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఏకధాటిగా సుమారు 13 గంటలు నీళ్లు పానీయాలు భోజనాలు ముట్టుకోకుండా కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తారు.

**రంజాన్ ముబారక్..**

సహనం.. ఓపిక.. దైవ ఆరాధన.. దాతృత్వం.. మేళవించిన పవిత్ర మాసం రంజాన్ విచ్చేసింది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం తొమ్మిదో నెల రంజాన్ సోమవారం సాయంత్రం నెలవంక దర్శనంతో పవిత్ర మాసం ప్రారంభమైనట్లు పండితులు ప్రకటించారు.రంజాన్ నెలవంక దర్శించుకున్న ముస్లింలు 'రంజాన్ ముబారక్" అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా శుభాభివందనాలు తెలుపుకున్నారు.

**ఈదుల్ ఫితర్'**

నెలవంక దర్శనంతో ఉపవాసాలు పాటిస్తున్న ముస్లిం లు 30 రోజుల ఉపవాస దీక్ష అనంతరం కనిపించే నెలవంక దర్శనంతో ఉపవాసాలను నిలిపివేసి మరుసటిరోజు ఈదుల్ ఫితర్ పండగను ఘనంగా జరుపుకుంటారు. దీనిని ఈదుల్ ఫితర్'లిలి వాడుక భాషలో " రంజాన్ ఈద్ " గా పిలుస్తారు.

**సూర్యోదయానికి ముందు నుంచి సూర్యస్తమయం వరకు..**

రంజాన్ మాసంలో 30 రోజులపాటు ఉపవాసం ఉంటారు. 12 ఏళ్ల వయస్సు నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి ముస్లిం ఉపవాస దీక్ష పాటిస్తారు.. సూర్యోదయానికి ముందు నుంచి సూర్యాస్తమయం వరకు నిర్ణీత సమయానుకూలంగా దీక్ష పాటిస్తారు. తెల్లారక ముందే 'సహర్'తో ప్రారంభమైన ఉపవాసం సూర్యాస్తామయం అయ్యాక 'ఇస్తార్'తో రోజా ముగుస్తుంది. సుమారు 13 నుంచి 14 గంటలపాటు ఏవిధమైన ఆహారం, పండ్లు, ఫలహారాలు, టీ, శీతల పానీయాలు, చివరకు నీరు కూడా తాగకుండా కఠిన దీక్షను పాటిస్తారు. ప్రతి వ్యక్తిలో ఓపిక, సహనం, పేదల ఆకలి దప్పుల బాధ తెలియడం లక్ష్యం కొరకే ఈ ఉపవాసం అని ముస్లిం పండితులు తమ ప్రవచనల్లో తెలుపుతారు.

**–ప్రత్యేక 'తరావీహ్' నమాజు ఆచరణ**

ప్రతిరోజు ఐదు వేళలు పాటించే నమాజుతోపాటు రంజాన్ మాసంలో ప్రత్యేకంగా 'తరావిహ్' నమాజును ఆచరిస్తారు. ప్రతిరోజు రాత్రి ఇషా నమాజు అనంతరం ఈ తరావిహ్ నమాజు పాటిస్తారు. దివ్యఖురాన్ లో 30 భాగాలు ఉండగా రంజాన్ మాసంలోని ప్రతిరోజు ఒక్కో భాగాన్ని ఈ ప్రత్యేక నమాజులో పఠిస్తారు.

**దానధర్మాల మాసం.**

రంజాన్ నెల దానధర్మాలకు మారుపేరుగా పిలుస్తుంటారు రంజాన్ నెల వచ్చిందంటే పేద ప్రజల ఇండ్లలో సంతోషాలు వెల్లవేరుస్తుంటాయి వారు అడగకుండానే వారి ఇండ్లకు వంట సామాగ్రి, నూతన బట్టలను తీసుకెళ్లి ధనవంతులు ఇస్తుంటారు.

**'జకాత్'..**

ప్రతి ముస్లిం తన సంపాదనలోని నికర ఆదాయంలో జకాత్ పేరిట పేదలకు దానం చేయడం ఇస్లాం విధి. నికర ఆదాయంలో నిర్ణయించిన రెండున్నర శాతం దానధర్మాలు చేయకపోతే నరకం ప్రాప్తిస్తుందంటూ ఇస్లాం హెచ్చరిస్తుంది. దీంతో రంజాన్ మాసంలో ముస్లింలు దాన ధర్మాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. పేదవర్గాలు కూడా తమతో సమానంగా తినాలని, రంజాన్ పండగ జరుపుకోవాలనే లక్ష్యంతో ఆహార పదార్థాలు, దుస్తులు, ఇతర గృహోపకరణాలను పేదలకు దానం చేస్తుంటారు. రంజాన్ మాసంలో చేసే దాన ధర్మాలకు డెబ్బై శాతం ఎక్కువ పుణ్య ఫలాలు లభిస్తుండటంతో ఈమాసాన్ని ఒక వేదికగా తీసుకొని పేదలకు ఆదుకుంటారు. జమాతే ఇస్లామి హింద్ లాంటి ధార్మిక స్వచ్ఛంద సంస్థలు తమ సభ్యుల నుండి సమిష్టిగా జకాత్ ను వసూలు చేసి అట్టి రుసుము నుండి పేద ప్రజలను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి వంట సామగ్రి ఇవ్వడంతో తో పాటు స్వయం ఉపాధి కొరకు వసతులు సమకూరుస్తు జమాత్ ఏ ఇస్లామి హింద్ సభ్యులు ప్రజల దీవెనలు పొందుతారు.

**ఖురాన్ పరాయణం..**

పవిత్ర ఖురాన్ అవతరించిన నెల రంజాన్ మాసం మానవులందరికీ పవిత్ర ఖురాన్ మార్గదర్శకం ( సురె బఖర 2:185) ప్రకారం ఖురాన్ రంజాన్ నెలలో అవతరించినందున రంజాన్ నెలలో ఖురాన్ ను విరివిగా చదువుతూ ఉంటారు. ఐదు పూటల నమాజ్ తో పాటు ప్రతిరోజు తరావీ నమాజులో మౌలానా ద్వారా ఖురాన్ వింటూ ఉదయం నుండి సాయంత్రం వరకు సమయం కేటాయిస్తూ మహిళలు, పురుషులు అరబి లో ఉన్న ఖురాన్ ను చదువుతు దాని యొక్క అనువాదాన్నీ తమకు వచ్చిన ఉర్దూ లేదా తెలుగు లో చదివి దాని బోధనల ప్రకారం జీవితం గడపడానికి ప్రయత్నిస్తుంటారు.

**పిల్లలు సైతం**

ఇస్లాం సిద్ధాంతం ప్రకారం 10 సంవత్సరాలు దాటిన బాల బాలికలందరూ నమాజ్ రోజా పాటించాలనే ఉద్దేశ్యం తో పిల్లలు సైతం కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తారు.

# త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 12 :** రాబోయే వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శంకర్ ఆదేశించారు. మంగళవారం రెంజల్ మండలంలోని బోర్గం, తాడిబీలోలి, మౌలాలి తాండ లోని గ్రామాలలోనీ గ్రామ పంచాయతీలలో గల రికార్డులను పరిశీలించారు. రాబోయే వేసవికాలంలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా చర్యలను చేపట్టాలని కార్యదర్శులకు ఆదేశించారు. నర్సరీలో మొక్కలు కూడా ఎండిపోకుండా ట్యాంకర్ల ద్వారా కానీ మోటర్ పంపుల ద్వారా కానీ నీటిని అందిస్తూ మొక్కలను కాపాడాలన్నారు. ఆయన వెంట సూపరెంటెంట్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, సుమన్, రజిని , క్షేత్ర సహాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి వినయ్ రెడ్డిని

## గౌరవ ప్రదంగా కలిసిన ఆర్మూర్ మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మార్చి12:** ఆర్మూర్ మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సెక్రెటరీ విద్య ప్రవీణ్ పవార్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటురి వినయ్ రెడ్డి గారిని గౌరవప్రదంగా కలిశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సమస్యల పైన చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వినయ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని పాఠశాలల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తనని, పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్మూర్ ప్రాంతంలో పాఠశాలల విద్య బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ కోశాధికారి స్కాలర్స్ వేణు,సలహాదారులు కాంతి గంగారెడ్డి, మానస గణేష్,జెంటిల్ కిడ్స్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

– సింగరాయపల్లె, ఆరేపల్లి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

– ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు





**పాల్వంచ ప్రజాజ్యోతి మార్చ్ 12** ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల ఆధ్వర్యంలో సింగరాయపల్లి,ఆరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వారి మాతృమూర్తి స్వర్గీయ నీల విమల,పప్పుల రాములు,రాజమణి ల జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను,పెన్నులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని,మానవ జీవితానికి సార్థకత సేవా మార్గంతోనే సాధ్యమని అన్నారు.విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయని విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను మేరకు నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంకం బాలకిషన్, ప్రధానోపాధ్యాయులు బైరయ్య,జిత్ లాల్, దేవేందర్ రెడ్డి,శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి,కొండల్ రెడ్డి, విజయశ్రీ, స్వప్న, చరణ్ సింగ్, శేఖర్ లు పాల్గొనడం జరిగింది.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** పదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాయడానికి భరోసా కల్పించాలని నిర్దిష్టమైన ప్రణాళికలతో పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ కు తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలనిఅన్నారు. . మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు ఉదయం. 9. 30 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు కొనసాగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణపై మంగళవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11,962 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 62 కేంద్రాలు ఏర్పాటు చేసి సి.సి.కెమెరా నిఘాలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహిచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వంద శాతం డ్యూయల్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ కు తావివ్వకుండా చూసేలా ఇన్విజిలేటర్లకు తగు ఆదేశాలివ్వాలని చీఫ్ సూపరింటెండెంట్లకు , డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. విద్యార్థులు హాల్ టికెట్ , పరీక్ష ప్యాడ్ తో పరీక్షా సమయాణానికి ఒక గంట ముందుగ్గా చేరుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతించబడరని స్పష్టం చేశారు, పరీక్షా హాల్లోకి . ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతించబడవని కూడా స్పష్టం చేశారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్సు సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, , పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలు, మూసి వేయించాలని జవాబు పత్రాలను పకడ్బందీగా తరలించాలని సంబంధియేట అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో డీఈఓ రాజు, పరీక్షల సహాయ కమీషనర్ లింగం, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, డిఎమ్ అండ్ ఎచ్ ఓ లక్ష్మణ్ సింగ్, పొలిసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి మహిళలు వెన్నెముక లాంటివారు

– చాయ్ అమ్మే ఆడపడుచును సన్మానినిచిన న్యాయమూర్తి ఎస్ఎన్ శ్రీదేవి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12** కుటుంబం సమాజంతో పాటు దేశాభివృద్ధి లో మహిళలు వెన్నెముక లాంటి వారని జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వారిని పురుషులతో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళ వారోత్సవాల్లో భాగంగా కోర్టు ఆవరణ సమీపంలో గత 20 ఏళ్లుగా టీ దుకాణం నిర్వహిస్తూ నలుగురి సంతానాన్ని పెంచి పోషించిన శారద అనే మహిళను జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కామారెడ్డి మంగళవారం సన్మానించారు. ఒంటరిగా ఉంటూనే ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోకుండా తన స్వశక్తితో కుటుంబ భాధ్యతలను సక్రమంగా ముందుకు సాగిస్తున్న ఆమెను న్యాయమూర్తి అభినందించారు. ఆమెకు మరింత ధైర్యాన్ని కల్పించి బహుమతి ఇచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సమాజంలో మహిళలపై వివక్ష అనేక అనర్థాలకు దారితీస్తుంది అన్నారు. ఉన్నత ఆలోచనలు, ఆరోగ్యవంతమైన సమాజం మహిళ ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ వంచ చంద్రరెడ్డి, ఖాన్, శ్రావణ్, పోలీస్ లెసైన్ అధికారులు విట్టల్, హన్మండ్లు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఆరోగ్య మహిళా కార్యక్రమం



**రాజంపేట్ మార్చి 12(ప్రజాజ్యోతి):** రాజంపేట మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ మహాలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య మహిళ అనేది తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడంకోసం ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే రెఫర్ చేయడంద్వారా పెద్దాసుపత్రుల్లో వారికి సాయం చేసేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు, పాఠశాల విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,ఆశవర్కర్స్,మహిళలు, స్థానిక కస్తూరి భా పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకొని ఆత్మహత్య

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 12 :** ఆర్థిక ఇబ్బందులు తాళలేక వివాహిత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఇంచార్జ్ ఏ ఎస్ఐ బాబురావు తెలిపారు. ఆయన కదరం మేరకు రెంజల్ మండల కేంద్రానికి చెందిన గోడ్ల లక్ష్మి (53) సంవత్సరాలు అనే మహిళ తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు తరలేకే ఆత్మహత్యకు పాల్పడిందని భర్త భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. గత నాలుగు ఐదు సంవత్సరాల కిందట కొత్త ఇంటిని నిర్మాణం చేపట్టడం జరిగిందని దానికి సంబంధించిన అప్పులు ఉండడంతోనే ఇబ్బందులు ఎదుర్కోలేక, ఇంట్లో చిన్న పార్టీ ఘర్షణతో మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మహిళా సదస్సుకు బయలుదేరిన మహిళలు



**నిజాంసాగర్ మార్చి 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని ముక్కంపూర్ గ్రామం నుంచి స్వయం సహాయక సంఘ సభ్యులు మంగళవారం హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా సదస్సుకు బయల్దేరి వెళ్లారు. మహిళా సంఘాల సభ్యులను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దిశా నిర్దేశం చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రవీందర్ రెడ్డికి సన్మానం



**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 12** బీర్కూర్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు పంక్షన్ హాల్ లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే , బాన్సువాడ నియోజక వర్గం ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యన బీర్కూర్ టౌన్ తో పాటు కిష్టాపూర్, చించొల్లి,గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో బీర్కూర్ మున్నూరు కాపు సంఘం నుండి సంఘం అధ్యక్షులు మేకల సురేష్, అరిగే దర్మతేజ, భువనగిరి అనిల్, వీరితో పాటు మున్నూరు కాపు సంగం నుండి 150 మంది, గంగపుత్ర సంఘం అధ్యక్షులు నర్ర చిన్న గంగారాం, ఉప అధ్యక్షులు నడిపి సాయిలు వీరితో పాటు గంగాపుత్ర సంఘం నుండి 160మంది, మైనార్టీ సంఘం నుండి ఖాజాఖాన్, మొల్ల హైమధ్, అబ్దుల్ ఖదీర్ వీరితో పాటు వీరి సంఘం నుండి50 మంది, ఆటో యూనియన్ డ్రైవర్స్ నుండి అధ్యక్షులు విఠల్, రాములు మరియు ఆటో యూనియన్ నుండి 35 మంది, బీర్కూర్ నాయి బ్రాహ్మణ సంఘం నుండి, పాతూరి శేషు కుమార్, రాజేశ్వర్ వీరితో పాటు వీరి సంఘం నుండి 10మంది, బోందిలి క్షత్రియ సంఘం నుండి అధ్యక్షులు బొందిలి లక్ష్మన్ సింగ్, దిలీప్ సింగ్, రాజు , రమేష్ సింగ్ వీరితో పాటు వీరి సంఘం నుండి 10 మంది, కిష్టాపూర్ మైనార్టీ సంఘం నుండి మొల్ల మస్తాన్, గాజుల మోహినొద్దిన్, వీరితో పాటు 30 మంది మైనార్టీ నాయకులు, కిష్టాపుర్ గ్రామంలోని గైని సుధాకర్, మేత్రి సాయిలు వీరితో పాటు వీరి కుల సభ్యులు 10మంది, చించోల్లీ గ్రామం నుండి పెర్క రాజులు , బంటు నగేష్, సంజీవ్, సాగర్ వీరితో పాటు 50 మందికి బాన్సువాడ నియోజక వర్గం ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి వీరందరికి మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీర్కూర్ టౌన్ అధ్యక్షులు యమ పెద్ద రాములు, కానూరి భరత్, మండల అధ్యక్షులు బోయిని శంకర్, జడ్పిటిసి స్వరూప శ్రీనివాస్ యాదవ్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ సింగ్ రాథోడ్, ఎలమంచిలి శ్రీనివాస రావు, కమలకర్ రెడ్డి, ఇండ్ల విజయ్ ప్రకాష్, సానేపు పెద్ద గంగారాం, నాయకులు చందు,కాంతురెడ్డి, కిషోర్ యాదవ్, కమ్మ సత్యనారాయణ, రాచప్ప పటేల్,ఇక్బాల్, సాహెబ్ రావ్, క్రిష్ణరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ యాదవ్, దులిగ రాజు, చువ్వ రషీద్, షఫీ, కాశీరాం , దామరంచ గంగాధర్, .కిషన్, పాత బాలకృష్ణ వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, బాన్సువాడ, వర్ని, కోటగిరి, చందూర్ రుద్రుర్, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉపాధ్యాయుల శిక్షణ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా విద్యాధికారి రాజు





**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 12** మండల కేంద్రంలోని తిప్పారం తండా ప్రాథమిక పాఠశాల యందు జిల్లాలోని 44 మంది ప్రత్యేక ఉపాధ్యాయులకు డిఈఓ రాజు దివ్యాంగులైన పిల్లలకు అందించే సేవలను వారికి పూర్తి స్థాయిలో అందించి న్యాయం చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. జిల్లా సమన్వయకర్త శ్రీపతి ఇంక్లూజి ఎడ్యుకేషన్లో అందించే ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్య, ట్రావెలింగ్, ఇస్కార్ట్ అందించే విషయంలో వారికి పూర్తి న్యాయం చేయాలని వారు కోరారు. వేణు శర్మ, బాలిక పిల్లల అభివృద్ధి అధికారి ఉమారాణి ప్రత్యేక పిల్లలకు విద్యను అందించడం అనేది దేవుడిచ్చిన వరమని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు వారి వారి భావాలను డీఈఓ గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ బిషన్ లాల్ ఆధ్వర్యంలో అధికారులను సన్మానించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు డీఈఓ రాజుకు పాఠశాలలో ఉన్న నీటి సమస్య, ప్రహరీ గోడను నిర్మించాలని కోరడం జరిగింది. తదనంతరం రిసోర్స్ టీచర్లు రమేష్ దామోదర్, పెంటయ్య, మహేశ్వరి ఉపాధ్యాయులు రవి, స్వప్న శారదలు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

* మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్



**కొల్చారం ప్రజాజ్యోతి:** పల్లెలు పరిశుభ్రంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ అన్నారు.మండలంలో గతంలో ఇంచార్జ్ మినిస్టర్ ద్వారా మరియు నర్సాపూర్ సెగ్మెంట్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంజూరైనటువంటి ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్ల పనులను మంగళవారం మండలంలోని కోనాపూర్, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామాలలో జడ్పీటీసీ మేఘమాల సంతోష్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని రాబోవు రోజుల్లో అన్ని గ్రామాలలో కూడా మౌలిక వసతుల కల్పనకు మరియు అక్కడ నెలకొన్న సమస్యలను త్వరగా పూర్తిచేసి అభివృద్ధి అంటే ఏంది అనేది కాంగ్రెస్ పార్టీ చూపిస్తుందన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు పరిచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని త్వరలోనే పూర్తి చేయడం కూడా జరుగుతుందన్నారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతామన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవన గారి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి. కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి మల్లేశం. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాణిక్య రెడ్డి రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ. రంగంపేట పిఎసిఎస్ డైరెక్టర్ ఏర్పుల రమేష్ రంగంపేట మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అంజా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్న కిష్టయ్య, రవితేజ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలుక ప్రభాకర్, వెంకట్ గౌడ్, అల్లి చందు, రాజు, లింగాపురం యాదగిరి, సాంబ శ్రీనివాస్, ఏ ఇ ఇర్ఫాన్ విలేజ్ స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ సెక్రెటరీ. అసిస్టెన్స్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా కేతకీలో రథోత్సవం

**ఝరాసంగం, మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్)** అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి 12: 00 గంటలకు పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. పార్వతీ పరమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయం నుండి రథోత్సవం వరకు పల్లకిలో ఊరేగింపుగా తీసుకు వచ్చారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శోభాయమానంగా అలంకరించి రథంపై అధిష్టించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల భక్తులే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, ఢమరుక నాదాలతో అశేష జనవాహిని మధ్య రథోత్సవం నయనానందకరంగా సాగింది. రాత్రి 3 గంటల వరకు రథం ఊరేగింపు కొనసాగింది. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి స్వయం పర్యవేక్షణలో ఝరాసంగం ఎస్సై రాజేందర్ రెడ్డి భారీ బందోబస్తు మధ్య ఉత్సవాలు ముగిశాయి.

## కళ్ళకల్ బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

* మూడవసారి ఏకగ్రీవ ఎన్నికైన బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెర్ల ఇంద్రసేన యాదవ్



**మనోహరాబాద్, మార్చ్ 12 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలో కళ్ళకల్ బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక మండల పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. మంగళవారం, బంగారమ్మ దేవాలయం వద్ద బి ఆర్ ఎస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో ఖాళీగా ఉన్న కళకల్ గ్రామ కమిటీ అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా చీరల ఇంద్రసేన యాదవ్. యూత్ అధ్యక్షులుగా వేషం నాగరాజును నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. మూడవసారి గ్రామ అధ్యక్షుడు ఎన్నికైన ఇంద్రసేన యాదవ్, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, వీరబోయిన కృష్ణ, శ్రీధరాచారి, దుర్గేష్, కొత్తూరు మహేష్,ఇర్ఫాన్, చంద్రయ్య, బాలు యాదవ్, చాకలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భ్రమరాంబికా మల్లికార్జున కళ్యాణం

కనుల విందుగా బండ్ల ఊరేగింపు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని గురుపాదుగుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణ వేడుకలు మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ కమిటీ అధ్యక్షుడు కనకరాజు దంపతులు ఎంపీపీ జంగం శ్రీనివాస్ దంపతులు బలరాం సంగమేశ్వర్ దంపతులు పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలను ఊరేగిస్తూ పందిరిలోకి తీసుకొచ్చి పార్వతీ పరమేశ్వర కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.. భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి పాల్గొని కళ్యాణాన్ని వేద బ్రాహ్మణులు పండితుల మధ్య ఘనంగా జరిపారు.. ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కమిటీ సభ్యులు పద్మశాలి సభ్యులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు.. మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 6 గంటల వరకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. 6 గంటలకు గుడి చుట్టూ పెద్ద శంకరంపేట్ చుట్టుప్రక్కల బద్దారం మల్కాపురం గొట్టిముక్కుల పలు గ్రామాల ప్రజలు బండ్ల ఊరేగింపు జరిపారు. బండ్ల ఊరేగింపులో ఎలాంటి అవకతవకలు జరగకుండా పేట ఎస్ఐ శంకర్ ..భద్రత సిబ్బంది తో ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు... ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనంం శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, బలరాం సంగమేశ్వర్, పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ , టిఆర్ఎస్ అధ్యక్షుడు మురళి పంతులు , వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీపీ వీణ సుభాష్ గౌడ్, ఎంపీటీసీ దత్తు, పద్మశాలి అధ్యక్షుడు వడిచెర్ల మల్లేశం,దాదిగారి గంగాధర్, కందుకూరి రవి, మహంకాళి కృష్ణమూర్తి, వివిధ గ్రామ సర్పంచులు అధిక సంఖ్యలో, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా




జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** ప్రతిభా వంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ ఛాంబర్ లో ఈనెల 9 మరియు 10 తేదీలలో మెదక్ జిల్లా రామయంపేట్ లో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో జిల్లా లోని ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ నుండి ఆరుగురు క్రీడాకారులు బంగారు, వెండి మరియు రజత పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా కలెక్టర్ వీరిని అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి మన జిల్లా పేరుసుభారతదేశ పటంలో ముందు వరుసలో ఉంచాలని శిక్షకుడు యాదగిరికి సూచించారు.ఇదే నెల 20 నుండి 25 వరకు హర్యానాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో వీరు పాల్గొనబోతున్నారని వివరించారు.బంగారు వెండి పతకాలు సాధించిన వారి వివరాలు తెలియజేశారు.1.16 సం. లోపు మాస్టార్ట్ విభాగంలో దిలీప్ బంగారు పతకం.2.16 సం. లోపు మాస్టార్ట్ విభాగంలో అనుజ్ఞ వెండి పతకం.3.14 సం.లోపు మాస్టార్ట్ విభాగంలో ప్రణయ్ బంగారు పతకం.4.14 సం. లోపు మాస్టార్ట్ విభాగంలో అనిల్ తేజ్. వెండి పత కం.5.14 సం.లోపు ఇండివిజువల్ టైం ట్రయల్ విభాగంలో సిద్ధార్థ వెండి పతకం.6.14 సం.లోపు ఇండివిజువల్ టైం ట్రయల్ విభాగంలో హరీష్ రజత పతకం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి నాగరాజు సిబ్బంది రాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## 8 ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు

* సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు లు 1కోటి 8 లక్షలు మంజూరు
* మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట నియోజకవర్గం లో పలు ప్రభుత్వ పాఠశాల లకు సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు కు 1 కోటి 8 లక్షల నిధులు మంజూరు అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్ది పేట నియోజకవర్గం లోని 8 ప్రభుత్వ పాఠశాల లలో సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.. ఒక్కో ల్యాబ్ ఏర్పా టు కు 13 లక్షల 50 వేల తో ఒక తరగతి రూమ్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం లో సిద్దిపేట రూరల్ మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాల పుల్లూరు గ్రామం లో, చిన్నకోడూర్ మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాల విఠలా పూర్ , మాచాపూర్, రాముని పట్ల గ్రామాల్లో, నంగునూర్ మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాల ఆంక్షపూర్ గ్రామం లో, నారాయణ రావు పేట మండలం లో జిల్లా పరిషత్ పాఠశాల గుర్రాల గొంది గ్రామం లో సిద్దిపేట పట్టణం లో ప్రభుత్వ హైస్కూల్ నాసర్ పురా ఉర్దూ మీడియం , ప్రభుత్వ న్యూ హైస్కూల్ లలో ఏర్పాటు చేయనున్నారు.

## సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం



**జగదేవపూర్, మార్చి13(ప్రజాజ్యోతి):** సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కొండపోచమ్మ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హన్మంతరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా సోమవారం భద్రాచలంలో సీఎం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టిన సందర్భంగా మంగళవారం జగదేవపూర్ మండలంలోని మునిగడపలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలలోనే గృహ జ్యోతి, రూ.500 గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం ద్వారా సొంతింటి కల నెరవేరనుందన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చెందర్ రెడ్డి, ప్రసాద్, వెంకటస్వామి, లింగప్ప, కిషన్ యాదవ్, శ్రీనివాస్, మధుకర్, నాగులు యాదవ్, జగదీష్, కుమ్మరి భాను, గుర్రం అశోక్, సత్తయ్య, తలారి భాను తదితరులు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంహుస్నాబాద్

**మార్చి12(ప్రజాజ్యోతి):** హుస్నాబాద్ మండలంలోనిమిర్జాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పొన్నబోయిన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో పరీక్షలు రాసి 10 జిపిఏ సాధించాలని అన్నారు. పై చదువులు చదివి ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్థిరపడి నలుగురికి సహాయం చేసే విధంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు 5వేల రూపాయల నగదు ప్రోత్సాహకం ప్రకటించారు.

## వాయు కాలుష్యంతో అల్లాడిపోతున్న జనం




* చుట్టూ ఉన్న జనం బాధలు
* పట్టించుకోని అధికార గణం

**జహీరాబాద్, మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** కాలుష్యం కొరలో కోహిర్ మండలంలోని దిగ్వాల్ లో గల పీరమిల్ ఫార్మా లిమిటెడ్ పరిశ్రమ ఫ్యాక్టరీ వదిలే కాలుష్యం కారణంగా గ్రాండ్ వాటర్ పూర్తిగా కాలుష్యమైంది దీంతో నీటి కాలుష్యం వలన కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా దిగ్వల్ గ్రామంతో పాటు కవేలి, చిలుకపల్లి, ఈదులపల్లి, రాయపల్లి (డి) లు మారుతున్నాయి. రాత్రి సమయంలో పారిశ్రమ వదిలే వాయు వలన గాలిలో వాయు కాలుష్యం గా మారి ప్రజల ఆరోగ్యం చాలావరకు దెబ్బతింటుంది క్యాన్సర్ కిడ్నీ కాలేయం మరియు బీ పి, షుగర్, గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు. ఆ ప్రాంత ప్రజలు బాధపడుతున్నారు. రోగాలతో సతమతమవుతురు వ్యవసాయ పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి. పలుమార్లు పంటలు పెట్టి విత్తనము కూడా మొలువని పరిస్థితిగా మారుతున్నాయి కాలుష్యం కంట్రోల్ బోర్డ్ అధికారులు పట్టించుకోని దుస్థితి ఆ ప్రాంత ప్రజలు 30 సంవత్సరాల నుండి బాధపడుతూనే ఉన్నారు. ఎప్పుడు కూడా అధికారులు పట్టించు కున్న దాఖలాలు లేవు చాలా మార్లు వచ్చి బోర్లలోని వాటర్ మరియు భూసరంలో మట్టి టెస్టులు కూడా చేసి కెమికల్ తో కూడింది అని చెప్పి వెళ్ళిపోయారు. కోర్టు కూడా పలు మార్లు వాళ్లకు వార్నింగ్ ఇచ్చిన కానీ అధికారులు చట్టపరమైన చర్యలు కంపెనీపై ఇప్పటివరకు తీసుకోలేదు కనీసం ఇప్పటికైన పిరమిన్ కర్మాగారం పై చర్య తీసుకొని భీడు భూములను పచ్చని పంట పొలాలుగా చూడాలని ఆశపడుతున్న రైతులకు తగిన న్యాయం చేసి అధికారులు వాయు కాలుష్యంతో రకరకాల వ్యాధులతో బాధపడుతున్న చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు న్యాయం చేయగలరని దిగ్వాల్, చిలకపల్లి, ఈదులపల్లి, రాయిపల్లి (డి), కవేలి గ్రామాల ప్రజలు మరీ మరీ కోరుచున్నారు. అధికారులు ప్రజలపై దృష్టి సారించి పిరమిల్ కర్మాగారంపై చట్టపరమైన చర్య తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కాషాయ మయమైన జహీరాబాద్ పట్టణం

* ర్యాలీలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి ఎంపీ బిబి పాటిల్
* 3000 బైక్ లకు భారీగా ర్యాలీ
* ర్యాలీలో బిజెపి శ్రేణులలో నూతన ఉత్సవం



**జహీరాబాద్ మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ కేంద్రమైన సోమవారం రాత్రి నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ ప్రస్తుతం ఎంపీగా ఉన్న బి ఆర్ఎస్ పార్టీకి గుడిబాయ్ చెప్పి బిజెపి కేంద్ర నాయకత్వంలో బిజెపి పార్టీలో చేరారు చేరిన రెండు రోజులకే బిజెపి కేంద్ర అధిష్టానం నుండి ఎంపీ బీబి పాటిల్ కు ఎంపి టికెట్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా తొలిసారి బిజెపి నుండి టికెట్ ఖరారు చేసిన జహీరాబాద్ కు రావడంతో జహీరాబాద్ బిజెపి నాయకులు ఉగ్గేల్లి వై జంక్షన్ నుండి భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం ఉగ్గేల్లి వై జంక్షన్ జంక్షన్ నుండి రోడ్డు మార్గాన జహీరాబాద్ శివాజీ విగ్రహం వరకు ర్యాలీతో పాల్గొని శివాజీ విగ్రహానికి నివాళు లర్పించి సభా వేదిక పై ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ ఫిర్ ఏక్ బార్ ఛార్సోబార్ నినాదంతో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మళ్లీ దేశ ప్రజలు ప్రధాని కావాలని కోరు కుంటుందని వారు తెలిపారు. మన ప్రధాని నరేంద్ర మోడీ మన భారత దేశానికి ఎంతో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ఎంతగానో చేకూర్చారని వారు సూచించారు. మన దేశ ప్రధాని ప్రపంచ దేశాలు జేజాలు కొడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కాషాయ మయమైన జహీరాబాద్ పట్టణం 3000 బైకు లతో భారీ ర్యాలీ బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ బీబీ పాటిల్ జహీరాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో 3000 బైక్ లతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ పాల్గొని బీజేపీ శ్రేణుల్లో జోష్ నింపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బీబీ పాటిల్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో న్యాల్కల్ మండల్, మొగుడంపల్లి మండల, ఝరసంఘం మండల్, రాయికోడు మండల్, కోహిర్ మండల్, బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వచ్చి ర్యాలీని విజయవంతం చేశారు.

## తపాస్ పల్లి డ్యాము నీటితో చేర్యాల ప్రాంత చెరువులు, కుంటలను నింపాలి

**చేర్యాల ప్రజాజ్యోతి:** తపాస్ పల్లి డ్యాము నీటితో చేర్యాల ప్రాంత చెరువులు, కుంటలను నింపి ఎండిపోతున్న రైతుల పంటలను కాపాడాలని రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చేర్యాల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ చేర్యాల మండల కమిటీ, చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ ఎండి సమీర్ అహ్మద్ ఖాన్ కి వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో చెరువులు కుంటలు గతంలో వర్షాధారంగా నిండిన పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఎండల ప్రభావంతో చెరువులలో కుంటలలో నీళ్లు తగ్గిపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయని బోరు బావుల్లో నీళ్లు లేక రైతుల వరి పంటలు ఎండిపోతున్నాయని చేర్యాల ప్రాంత చెరువులు కుంటలు నింపే అవకాశం ఉన్నప్పటికీ ఇరిగేషన్ అధికారులకు, ప్రభుత్వానికి ముందుచూపు లేని కారణంగా చేర్యాల ప్రాంతంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి రైతాంగాన్ని వెంటనే ఆదుకునే చర్యల్లో భాగంగా తపస్ పల్లి డ్యాము నీటిని చేర్యాల ప్రాంత అన్ని గ్రామాల చెరువులను కుంటలను నీటితో నింపి ఎండిపోతున్న పంటలకు జీవం కలిగించాలని రైతులను ఆదుకోవాలని, తపాస్ పల్లి డ్యాము ద్వారా చెరువులు కుంటలను నింపే కార్యక్రమాన్ని తక్షణమే యుద్ద ప్రాతిపదికగా చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. కరువు నివారణ చర్యల్లో భాగంగా తపాస్ పల్లి డ్యాం ద్వారా చెరువులు కుంటలు నింపకుండా అధికారులు ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తే గ్రామ గ్రామాన రైతులంతా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల టౌన్ కమిటీ సభ్యులు, మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనకయ్య, దర్శనం రమేష్, రేపాక కుమార్, పోలోజు శ్రీహరి,ముస్త్యాల ప్రభాకర్, ఆముదాల నర్సిరెడ్డి,రాళ్ల బండి భాస్కర్, ఎండి అస్గర్, ఇప్పకాయల శోభ, ఎస్ డి ఇస్మాయిల్, గర్నపల్లి చంద్రం, గుండ్ర రవీందర్ పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విధ్యార్ధులకు బ్యాగ్స్,డ్రాయింగ్ కిట్స్ అందజేత

దోమ,మార్చి 12(ప్రజా జ్యోతి) : వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలోని 150 విధ్యార్ధులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగ్స్ మరియు డ్రాయింగ్ కిట్స్ పంపిణీ





చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న సర్కార్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బ్యాగులు,డ్రాయింగ్ కిట్స్ అందజేయడం చాలా సంతోషకరం అన్నారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సుధామూర్తి, సంస్థ ఉద్యోగి ముత్యపు వంశీ లకు,ఇందుకు కృషిచేసిన గ్రామ యువకులు కరణం శ్రీకాంత్ రావ్, కరణం క్రిష్ణకాంత్ లకు గ్రామస్థులు, పాఠశాల యాజమాన్య కమిటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జైరాం, వైస్ ఎంపీపీ గుర్మిట్కాల మల్లేశం, కరణం శ్రీకాంత్,సంపల్లి మల్లేషం, సంకటి శశిధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చాకలి నందయ్య, పొరళ్ల ఆనంతయ్య,గొల్ల గోపాలకృష్ణ, జీడీ లింగయ్య,యాదయ్య,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సంగెం కలాన్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**-ఐసిఎల్ కంపెనీ సేవలు గ్రామాలకు విస్తరించాలి**
**-మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్**

తాండూర్ మార్చి 12 ప్రజా జ్యోతి :
ది ఇండియా సిమెంట్ లిమిటెడ్ (ఐసీల్ )కంపెనీ సేవలు గ్రామాలకు మరింతగా విస్తరించాలని సంగెం కలాన్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ సూచించారు. మంగళవారం రోజు గ్రామంలోని స్థానిక పాఠశాలలో



ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య పరీక్ష కేంద్రాన్ని కంటి వైద్య నిపుణులు డాక్టర్ "పుష్పగిరి విత్రేవు ఇన్స్టిట్యూట్ " వారి ఆధ్వర్యంలో కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి పరీక్షలు నిర్వహించిన్నట్లు తెలిపారు . అలాగే కొంతమందికి కవలసిన కళ్ళ అద్దాలను సైతం పంపిణీ చేశారన్నారు. పూర్తిగా కంటి సమస్యతో బాధపడుతున్న కొందరికి ఆపరేషన్ చేసేందుకు కంటి వైద్య శిబిరం డాక్టర్లు గుర్తించినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కంటి వైద్య శిబిరం బృందం సభ్యులు, గ్రామస్తులు మహిళలు ఉన్నారు.

## రెసిడె, ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సన్మానించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మార్చ్12(ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి,అభినదించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఆస్బె స్టాస్ హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా ఆస్బె స్టాస్ హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,కాలనీ లో అన్ని రకాల మౌలిక



వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని,ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఆస్బె స్టాస్ హిల్స్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని,కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మినారాయణ ఆస్బె స్టాస్ హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సింలు,జనరల్ సెక్రటరీ మహ్మద్ హుస్సేన్,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ రఫీక్, ట్రెజరర్ పుష్ప కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలా సన్నద్ధం కావాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 12(ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల నిర్వహణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఓటరు నమోదు, మార్పులు- చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18 - 19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే





సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ ను తయారు చేయాలని, ఎన్నికల షెడ్యుల్ కు పెండింగ్లో ఉన్న ఫామ్స్ అన్నియు పూర్తి చేయాలనీ అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని నోడల్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ విజయకుమారి, శ్రీనివాసులు ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో వెళ్తున్న సిమెంట్ ట్యాంకర్లపై నిఘా

- వేగ నియంత్రణ కోసమే ప్రత్యేక చర్యలు
- పరిమితికి మించి సిమెంట్ తరలిస్తున్నట్లు గుర్తింపు
- జరిమానా విధించిన ఆర్టీఏ అధికారులు
- వివరాలు వెల్లడించిన కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి


తాండూర్ మార్చి 12 ప్రజా జ్యోతి :-
పరిమితికి మించి అధిక లోడుతో వెళ్తున్న సిమెంట్ ట్యాంకార్లపై కరణ్ కోట్ పోలీసులు నిఘా పెంచారు. సమీపంలోని సిమెంట్ కర్మగారాల నుండి లూజ్ సిమెంటును భారీ సిమెంట్ ట్యాంకర్ల ద్వారా తరలించడంతో ఇతర వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. అంతేగాకుండా పరిమితికి మించి సిమెంటును తరలించ డంతో పాటు అత్యంత వేగంగా వాహనాలు వెళ్లకుండా నియంత్రించేందుకే సిమెంటు ట్యాంకర్లపై నిఘా పెంచామని కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి చెప్పారు. మల్కాపూర్, కర్ణాటక సరిహద్దులోని సిమెంట్ కంపెనీల నుంచి పరిమితికి మించి సిమెంటును తరలిస్తున్న ఎనిమిది సిమెంటు ట్యాంకర్లను నిలిపివేసిన పోలీసులు ఆర్టీఏ అధికారులకు అప్పగించామని చెప్పారు. సిమెంటు ట్యాంకర్లను పరిశీలించిన ఆర్టీఏ అధికారిని శ్రీలక్ష్మి పరిమితికి మించి ఒక్కో ట్యాంకర్లో 10 నుండి 12 టన్నులు అధికంగా సిమెంటును తరలిస్తున్నట్లు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. పరిమితికి మించి సిమెంటును తరలిస్తున్న సిమెంటు ట్యాంకర్ల యజమానులకు



ఒక్కో టన్నుకు రెండు వేల రూపాయల చొప్పున జరిమాన విధించినట్లు వెల్లడించారు. తదుపరి వాహనాలలో పరిమితికి మించి సిమెంటును ట్యాంకర్ల ద్వారా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం కృషి : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,మార్చ్12(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్ గౌడ్ నియమించిన పోస్టులకు సంబంధించిన పత్రాలను అందచేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్,టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ గా నల్ల సంజీవ రెడ్డి,వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదురాజ్,జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్ ని తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్ గౌడ్ నియమించిన పత్రాలను మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మర చర్యలు తీసుకుంటుందని,అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్ గౌడ్ నూతన నియామకాలు చేపట్టారని శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు,తమకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర



లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్ గౌడ్ కి,కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి.జగదీష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా గ్రాండ్‌క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్

**48 మంది మహిళలకు సత్కారం**

శేరిలింగంపల్లి,మార్చ్12 (ప్రజాజ్యోతి):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ యువ, జిల్లా 320ఏ ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్‌క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024' వేడుకలను గచ్చిబౌలిలోని క్లబ్ బొటానికాలో మంగళవారం నిర్వహించింది. ఇది ఐదో సీజన్. ఈ ఈవెంట్‌ను సెలబ్రేషన్ మేకర్స్ ఆర్గనైజ్ చేశారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మద్దతు ఇచ్చింది. ఈ వేడుకలలో నలభై ఎనిమిది మంది మహిళలను సత్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ మీర్ నవాబ్ నాసిర్ అలీ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల కన్వీనర్, వ్యవస్థాపకుడు డాక్టర్ సౌరభ్ సురేఖ, సహ వ్యవస్థాపకురాలు రూపా సురేఖ మాట్లాడుతూ గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ ఈ కాన్సెప్ట్‌పై ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళా అచీవర్స్, లీడర్స్ తో అద్భుతమైన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవార్డుల కోసం 108 రంగాల నుంచి నామినేషన్లు ఆహ్వానించామని చెప్పారు. ఇది 5వ సంవత్సరంలో ఉందన్నారు. ఈ అవార్డులు 2020లో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని తెలిపారు. అప్పటి నుంచి భారతదేశం మొత్తం పర్యటిస్తోందన్నారు. గ్రాండ్ క్వీన్స్ కోల్‌కతా, భువనేశ్వర్, పాట్నా,అజ్మీర్ ఎడిషన్‌లు ఈ నెలలోనే జరగనున్నాయన్నారు. ఈ అవార్డు బంగ్లాదేశ్,యూఏఈ, యూఎస్‌ఏ, సింగపూర్, బెల్జియం తదితర దేశాల నుంచి విజేతలను కలిగి ఉందన్నారు. గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ అనేది వర్కింగ్ ఉమెన్ ఫోరమ్ అన్నారు. వివిధ రంగాలు,వివిధ వయో సమూహంతో కూడిన నెట్‌వర్క్ అన్నారు. ఒకరికొకరు సహకరించుకోవడం,వృద్ధి చెందడం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లయన్ హరినారాయణ్ భట్టాడ్, జిల్లా గవర్నర్, లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ,లయన్ సీఏ ఎంకే పురోహిత్, లయన్స్ ఇంటర్నేషనల్ జీఎంటీ కోఆర్డినేటర్,ఎండీ 320,డాక్టర్ ప్రీతి రెడ్డి జీ, కన్సల్టెంట్ ఫెర్టిలిటీ,రెయిన్‌బో హాస్పిటల్, లయన్ సురేష్ జగ్నాని (జీఎల్టీ కోఆర్డినేటర్, 320ఏ), మోటివేషనల్ స్పీకర్ దర్పణ్ వాసుదేవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. యశ్వంత్ అగర్వాల్, డైరెక్టర్ - కాన్సెప్ట్ ఆంబియన్స్, డాక్టర్ ఎస్.రవీందర్, డాక్టర్ ఆశిష్ చౌహాన్,విశేష్ సిన్హా, వందనా షెటే,ఎంఎస్ ఆంచల్ అగర్వాల్,డాక్టర్ జియా హస్మి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

**అంబేద్కర్ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడు తిమ్మాపురం నాగేష్**


కొత్తూరు మార్చి 12 (ప్రజా జ్యోతి)
కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సి వాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తిమ్మాపురం నాగేష్,ఉపాధ్యక్షులుగా కాశి గాని అనిల్ కుమార్,గాలిగాని వినోద్ కుమార్,జనరల్ సెక్రెటరీ కరోళ్ళ రవీందర్,జనరల్ సెక్రటరీ నాగని ప్రమోద్,సెక్రటరీ లు కరోళ్ళ సురేందర్,తుప్పర శివకుమార్,క్యాషియర్ గా జంగగళ్ళ రంజిత్ కుమార్, సోషల్ మీడియా ఆర్గనైజర్ తిమ్మాపూర్ కళ్యాణ్, గాలిగాని రాజేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ ఉత్సవ కమిటీ అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని,అందుకు సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ పక్కన పేరుకుపోయిన మురుగునీరు పిచ్చి మొక్కలు

**నిమ్మకు నీరెత్తినట్లు పారిశుధ్యం**

నవాబుపేట్ 12 (ప్రజా జ్యోతి):
నవాబుపేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ పక్కన మురుగునీరు పేరుకుపోవడం జరిగిందని మండల కేంద్రానికి ఆ మార్గం లో వచ్చేవారు వెళ్లేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల



నుంచి కేజీబీవీ హాస్టల్ పక్కన ఉన్న దారిలో వస్తున్నప్పుడు హాస్టల్ దగ్గరికి వచ్చిన తర్వాత మురుగు వాసన వస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు మండలానికి వచ్చి వెళ్లేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగు నీరు ఒక కాలువ లాగా పారకుండా అక్కడే స్థిరంగా ఉండిపోవడం వల్ల ఆ మురుగునీరు నుంచి దుర్వాసన వెదజల్లుతుందని ఈ వాసన ఇదే విధంగా కొనసాగితే విద్యార్థులకు అనారోగ్యం తప్పదని తెలిపారు అదేవిధంగా దోమలు కూడా ఎక్కువై హాస్టల్లో ఉండే విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని దీనిపైన ఉన్నత స్థాయి అధికారులు స్పందించాలని తెలిపారు. ఆ మురుగు నీరు నిలిచిన స్థలంలో అనేక రకాల పిచ్చి మొక్కలు కూడా అడ్డుగా ఉన్నాయి వాటిని తొలగించి ఆ మురికి నీరు అక్కడ నుంచి ప్రవహించే విధంగా ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నపిల్లలు వృద్ధులు వేసవికాలంలో జాగ్రత్తగా ఉండాలి

**.వేసవి కాలంలో ఓఆర్ఎస్ వాటర్ ఎక్కువగా తీసుకోవాలి**
**.నార్మల్ డెలివరీలు ఫ్యామిలీ ప్లానింగ్ కౌన్సిలింగ్**
**. ఉచిత రక్త పరీక్షలు చేయబడును**

నవాబుపేట్ 12( ప్రజాజ్యోతి):
ఈ వేసవికాలంలో చిన్నపిల్లలు వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రోహిత్ ఒక ప్రకటనలు తెలిపారు ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య వ్యవధి సమయంలో వృద్ధులు చిన్నపిల్లలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకుండా ఉండడానికి సిద్ధపడాలని తెలిపారు. అదేవిధంగా ఓ ఆర్ ఎస్ వాటర్ కు సంబంధించినవి ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అలాగే బిపి షుగర్ ఉన్న వారి కోసం ఇక్కడ రక్త పరీక్షలు కూడా చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ ల్యాబ్ లోకి వెళ్లడం కన్నా ఇక్కడ ఉచితంగా చేసుకోవచ్చు అని తెలిపారు. షుగర్ బీపీ లాంటి వాటికి టాబ్లెట్ కూడా ఇవ్వడం జరుగుతుందని కుటుంబ నియంత్రణ కోసం కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వేసవి కాలంలో ఎవరికైనా ఎక్కువగా ఆరోగ్యపరంగా ఇబ్బందికరంగా ఉన్న మండల కేంద్రంలోని ఆసుపత్రికి రావాలని తెలిపారు. మండల పరిధిలో 9 ఆరోగ్య ఉప కేంద్రాలు గంగ్యాడ మాదిరెడ్డిపల్లి చిడిగిద్ద నవాబుపేట్ ఎక్ మామిడి చించల్ పెట్ ఎల్లకొండ ఫుల్ మామిడి గట్టిపల్లి ఉన్నాయని కూడా తెలిపారు. ప్రాథమిక చికిత్స కోసం వెళ్లవచ్చని తెలిపారు. ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ లు కూడా చేయబడతాయని ఈ అవకాశాన్ని మండల కేంద్రంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

## మనస్పర్ధలతో మహిళ ఆత్మహత్య

యాలాల్ మార్చు 12 ప్రజా జ్యోతి
మనస్పర్ధలతో మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాలాల మండల పరిధిలోని రాస్ట్నం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల మండలం ఖానాపూర్ కు చెందిన యాదమ్మ (35)కు యాలాల మండలం రాస్ట్నం గ్రామానికి చెందిన నరసింహులు తో వివాహం జరిగింది. నరసింహులు మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.



## పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

– మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్





**మెట్‌పల్లి ప్రతినిధి మార్చి 12 ( ప్రజా జ్యోతి):** మెట్‌పల్లి పట్టణ ప్రజలకు ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అందుకు మున్సిపాలిటీ అధికారులు ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చూడాలన్నారు. ప్రత్యేక పరిశుధ్య కార్యక్రమాలు చేపట్టి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.పట్టణ ప్రజల అవసరాలు తీర్చడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

**దివంగత కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ప్రతిష్టించాలి**

కౌన్సిల్ సమావేశంలో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్ లు మెట్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేసిన దివంగత కాంగ్రెస్ నాయకులైన మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు విగ్రహాలని మున్సిపాలిటీలో ప్రతిష్టించాలని ఎమ్మెల్యే సంజయ్, చైర్మన్ సుజాతకు వినతిపత్రం అందించారు. అనంతరం సమావేశంలో చైర్మన్ సుజాత మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన 24 అంశాలను సభ్యుల మధ్య ఉంచగా కౌన్సిల్ సభ్యులందరు. ఏకగ్రీవంగా అమోధించి తీర్మానించారు. ఈ సమావేశంలో కమిషనర్ మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, మున్సిపల్ సిబ్బంది,కౌన్సిలర్ లు ఓజ్జల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి అనుక్షణం కృషి చేస్తా

– ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ




**గన్నేరువరం మార్చి 12 (ప్రజా జ్యోతి) :** మండలంలోని సమస్యలపై అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి వాటి పరిష్కారానికి అనుక్షణం కృషి చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మండలంలోని సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలో పెండింగ్ లో ఉన్న పనులు, చేయాల్సిన అభివృద్ధి పనులకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని నేను కూడా ప్రతి సమావేశానికి వస్తానని అన్నారు.ప్రస్తుతం గ్రామాలల్లో స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వేసవి కాలంలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలను ప్రతిలబ్ధిదారుడికిఅందించాలని అధికారులకు తెలిపారు.గుండ్లపల్లి నుండి పొత్తురు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి మేము ఆనాడు పోరాటం చేస్తే అప్పుడున్న ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని 70కోట్లతో కేవలం ఒక జీవో తీసుకవచ్చి శంకుస్థాపన చేశారు తప్ప రోడ్డు పనులు ప్రారంభించలేదన్నారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక శాఖ నుండి పరిపాలన అనుమతులు తీసుకవచ్చి పనులు ప్రారంభించామనీ అన్నారు.అంతే కాకుండా మండలంలోని మైలారం డి 8 కాలువ కానీ ఇతర సాగునీటి సమస్యలు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. గన్నేరువరం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి మండల అభివృద్ధి కి కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా చేతిపంపు

– మరమ్మత్తులకు దిక్కేలేదు.. పట్టించుకునే నాధుడే లేడు

– బాగు చేయాలని కోరుతున్న బాటసారులు



**రాయికల్, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** ఒకప్పుడు బాటసారులా దాహార్తిని తీర్చిన చేతి పంపు పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ప్రధాన రహదారి పక్కనే చేతి పంపు ఎంతోమందికి మంచినీటిని అందించింది. కానీ నేడు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో చేతిపంపు ఉన్నప్పటికీ అది నిరూపయిగంగా మారింది. రాయికల్ మండలం రామాజీ పేట్, భూపతిపూర్, మూటపెల్లి చౌరస్తాలో గల చేతి పంపు చాలా సంవత్సరాలుగా బాటసారులు దాహార్తి తీరుస్తున్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఆ చేతి పంపు నిరుపయోగంగా మారింది. పనిచేస్తున్న బోరుబావి చుట్టూ మట్టి చేరడంతో పనిచేయకుండా చేతిపంపు కిందికి కూరుకు పోయింది. గతంలో బస్సుల కోసం వేచి చూసే వారికి, ప్రయాణికులకు వేసవిలో దాహం తీర్చేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. గతంలో ఇక్కడ రోడ్డు వేసే సమయంలో ఈ చేతి పంపు కూడా పైకి లేపక పోవడంతో ప్రస్తుతం మట్టిలో కురుకుపోయింది. దీంతో ఆ చేతి పంపు నిరుపయోగంగా మారడంతో బాటసారిలు దానిని వినియోగించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా చేతిపంపు పైకి లేపి అవసరమైన మరమ్మత్తులు చేస్తే అక్కడికి వచ్చే ప్రయాణికులకు ఉపయోగ పడుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చేతి పంపును వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

## సకాలంలో రైస్ మిల్లర్లు రైస్‌ను బిడ్డర్లకు అప్పగించాలి

– అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -12:** 2022-23 యాసంగి సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత యాసంగికి సంబంధించిన 2.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బిడ్డర్లకు వేలంలో కేటాయించి, ఈ ధాన్యాన్ని జిల్లాలోని 132 రైస్ మిల్లర్లకు కేటాయించా మన్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖరీఫ్ 2023-24 కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ కూడా మొదలుపెట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణ

– వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు ప్రణాళిక రూపకల్పన

– పిల్లల కోసం పీటీఎం నిర్వహణ అంశంపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -12:** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, దీని సాధన కోసం పాఠశాలల్లో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలోని విద్యార్థుల కోసం పీటిఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) కార్యక్రమం నిర్వహణపై ఉపాధ్యాయులకు కల్పిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యలో మంచి మార్పులు సాధించే దిశగా గత 9 నెలలుగా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని, విద్యా శాఖలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 90 శాతానికి చేరుకుందని అన్నారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాల టీఎల్ఎం, బోధన పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ బోధన పద్ధతులను అవలంబిస్తున్నామని అన్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు సైతం మెరుగవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు పాఠ్యాంశాలు అర్థమయ్యేలా నేర్పించాలని, పాఠ్యాంశాల పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంపొందించేలా, వారు సొంతంగా ఆ విషయాలను తెలుసుకుని, నేర్చుకునె విధంగా క్యూరియాసిటీ కల్పించాలని, ప్రస్తుత సమాజంలో విద్య నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పేరెంట్, టీచర్స్ మీటింగ్‌ను సమర్థవంతంగా వినియోగించి పిల్లలకు సంపూర్ణ విద్య అందేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల కోసం పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా నిర్వహించాలని, విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు స్వయంగా పిటిఎం సమావేశాలకు ఆహ్వానించాలని, పిటీఎం సమావేశాల సందర్భంగా పాఠశాలను అలంకరించాలని, పండగ వాతావరణంలో పీటిఎం సమావేశాలు నిర్వహించాలని అన్నారు. పీటిఎం సమావేశంలో విద్యార్థులకు ఉన్న టాలెంట్, నైపుణ్యాలను వారి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించాలని, పేరెంట్స్ తో ప్రతి విద్యార్థి గురించి ప్రత్యేకంగా చర్చించాలని, ప్రతి ఇళ్ళు పిల్లలకు మొదటి పాఠశాల అవుతుందని, ఇంటి వద్ద పిల్లలకు చదువుకునేలా మంచి వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులకు తెలియ జేయాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న ఆర్థిక అంతరాయాలు విద్యతో మాత్రమే తగ్గుతాయని, ఒక పిల్లవాడు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటే వారి కుటుంబ స్థితిగతులు మారతాయని, ప్రస్తుత విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం మనమంతా గట్టి పునాది వేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నిరంతరాయంగా విద్య అందించాలనే ఉద్దేశంతో రాబోయే వేసవి కాలంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రత్యేక సమ్మర్ క్యాంపుల ద్వారా పిల్లలకు కొత్త, కొత్త అంశాలు నేర్పించడం జరుగుతుందని అన్నారు.అనంతరం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ (టి.ఈ.ఎల్.సి) బృందం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్విర్యామంగా లయన్స్ క్లబ్ సామాజిక సేవలు

– రామగుండం లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ ప్రమోద్ కుమార్



**గోదావరిఖని, మార్చి 12 (ప్రజా జ్యోతి)** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో రామగుండం లయన్స్ క్లబ్ సేవలు 50 ఏళ్ల నుంచి నిర్విర్యామంగా కొనసాగుతున్నాయని లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. మంగళవారం గోదావరిఖని లయన్స్ క్లబ్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితంగా కృత్రిమ అవయవాలు అందజేస్తున్నామని ,ప్రతిరోజు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.రేకుర్తి ఆసుపత్రి లో పేదవారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు.2 బాడీ ఫ్రిజర్లు అందుబాటులో ఉన్నాయనని,వీటిని నామినల్ రెంటు వసూలు చేస్తున్నామని, ఈ ప్రాంతంలోని వివిధ కూడళ్లలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశామని,ఇప్పటి వరకు సుమారు రూ.25 లక్షల పైగా వెచ్చించి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు, ఎవరి నుంచి తాము విరాళాలు సేకరించకుండా కమిటీ ప్రతినిధులు స్వయంగా విరాళాలు అందజేసి సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని ప్రమోద్ కుమార్ తెలిపారు.

**నూతన కమిటీ..**

రామగుండం లాయర్స్ క్లబ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఈ మల్లికార్జున్ ను నిందుకున్నట్లు తెలిపారు. సోమవారం లయన్స్ క్లబ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని 2024 - 25 ఎన్నుకున్నామని,ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ ఎల్లప్ప, కోశాధికారిగా పాకాల గోవర్ధన్ రెడ్డి తో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సామాజిక సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పి.మల్లికార్జున్, ఎల్లప్ప,గోవర్ధన్ రెడ్డి,కె.రాజేందర్, బంక రామస్వామి, గుగ్గిళ్ళ రవీంద్రాచారి, రాజేష్ శర్మ పాల్గొన్నారు.

## ఉద్యమ నేతకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ



**సుల్తానాబాద్ మార్చ్ 12( ప్రజా జ్యోతి)** ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బుర్ర కొండయ్య ఉద్యమ నేత అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తానుపర్తి భాను ప్రసాద్ రావు ఎమ్మెల్సీ గారు తెలియజేశారు బుర్ర కొండయ్య గారు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి గౌడ సంక్షేమ సంఘాన్ని స్థాపించినటువంటి వ్యక్తి గీత కార్మికుల కోసం ఎనలేని పోరాటాలు చేసి జీలక్ పోయేటటువంటి వ్యక్తి అహర్నిశలు గీత కార్మికుల కోసం తప్పించినటువంటి ఉద్యమ నేత బుర్ర కొండయ్యని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో నాయకులు బుద్ధి ప్రసాదరావు కొక్కిరాల మహేశ్వర రావు చక్రధర్ రావు మోహన్ రావు టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బైరెడ్డి రామిరెడ్డి మండిగ గా రాజ నర్సయ్య కవ్వంపల్లి దుర్గయ్య గుడుగుల మహేందర్ కొత్తిరెడ్డి శరత్ రెడ్డి మాజీ సర్పంచ్లు మాడ కొండల్ రెడ్డి గోపు విజేందర్రెడ్డి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి గజ్జల తిరుపతి ఎండి ఖలీల్ మహిపాల్ రెడ్డి తిరుపతిరెడ్డి సాయి పవన్ సబ్బు శ్రీధర్ గూడెం వీరేశం ముంజం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో ఈ నెల 14న ఉచిత కిడ్నీ పరీక్షలు




**గోదావరిఖని, మార్చి 12 (ప్రజా జ్యోతి)** ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 14న గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని సహజ పిల్లల హాస్పిటల్ ఎదురుగా కిడ్నీ అండ్ ఆంధ్రాలజీ సెంటర్ లో ఉచిత కిడ్నీ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కే. రాజేందర్, డాక్టర్ కుందారపు గోపి కాంత్ తెలిపారు. మంగళవారం గోదావరిఖని లయన్స్ భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉచిత ఓపి, కిడ్నీ ప్రొఫైల్ పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ పై 50% రాయితీ ఉంటుందని, రూ 3000 విలువ గల పరీక్షలు రూ.1500కే చేస్తామని, ఉచిత క్యాంపు రోజున వచ్చిన వారికి ఆపరేషన్ సంబంధించి లేదా ప్రొసీజర్ అయ్యే ఖర్చులో 20% రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గోపి కాంత్ విజ్ఞప్తి చేశారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. విలేఖరుల ఈ సమావేశం లో మాజీ డిస్టిక్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, బంక రామస్వామి, కే రాజేందర్, గుగ్గిళ్ళ రవీంద్ర చారి, పి మల్లికార్జున్, వి ఎల్లప్ప, పి గోవర్ధన్ రెడ్డి, రాజేశ్ శర్మ పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 12 :** డీఎస్సీలో భాగంగా ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు ఈనెల 14 నుంచి 22 వరకు %ఋఋఀ౦ఎఽ-ర్బ౦ఎఽఅతిఽశ్రీవ. ఎఞ్ఞ.ఞశీజ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండా లని పేర్కొన్నారు.రిజర్వేషన్, ఇంటర్,డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 0878-2268686 ను సంప్రదించాలన్నారు.

## మంథనిలో అక్రమ కట్టడాల కూల్చివేత

– కూల్చివేతల ప్రదేశాల్లో చోటు చేసుకున్న ఉద్రిక్తత

– అక్రమ నిర్మాణాలపై చట్ట పరమైన చర్యలు ఉంటాయి: డిటిఎఫ్ ( జిల్లా టాస్క్ ఫోర్స్)





**మంథని, మార్చి 12 (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు సెట్ బ్యాక్ క్రమబద్దీకరణ లో భాగంగా జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో నిబంధనలు అతిక్రమించి జరిగిన అక్రమ కట్టడాలను కూల్చివేశారు. పట్టణ కేంద్రంలో 5 కట్టడాలపై ఫిర్యాదులు అందాయని అందులో 2 కట్టడాలను సీజ్ చేసినట్లు, మిగిలిన 3 కట్టడాలను పాక్షికంగా కూల్చి, ఇంటి యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు డిటీఎఫ్ టీం లీడర్, మంథని డిప్యూటీ తాసిల్దార్ గిరి మీడియాకు తెలిపారు. ఇదే క్రమంలో మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి జరిగిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ లో రెవెన్యూ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మున్సిపాలిటీ, అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ కలిపి డిటిఎఫ్ టీం గా కలిసి పని చేయనున్నాయని అధికారులు తెలిపారు. నిర్మాణాల కూల్చివేత సమయంలో కొంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడినా కూడా అధికారులు, పోలీసులు కలిసి కట్టుదిట్టంగా విదులను నిర్వహించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 16 అక్రమ కట్టడాలు గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం. రెడ్డి సంఘం భవనం, ఓల్లాల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్స్ సీజ్ చేయగా కాగిత భూమయ్య,బుద్దార్థి శ్రీనివాస్, రాచర్ల నాగరాజుకు చెందిన నిర్మాణాలను పాక్షికంగా తొలగించారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు





**జగిత్యాల టౌన్, మార్చి 12 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ఆత్మరామ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం రోజున జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్. దేశాయ్, బీఅర్ఎస్ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు సుమారు 500 మంది బీఆర్ఎస్ బిజెపి నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి జీవన్ రెడ్డి ఆహ్వానించారు. ఉద్యమకారులు పడాల్ శ్రీనివాస్, పుల్లూరి సత్యనారాయణ, సింగం భాస్కర్, నాగుల కిషన్, హరిఅశోక్ కుమార్, జితేందర్, వాసాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాబాగౌడ్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, గిరి నాగభూషణం, కొత్త మోహన్, బండ శంకర్, నందయ్య, దుర్గయ్య, నక్క జీవన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

ఇల్లందు, మార్చి 12, ప్రజాజ్యోతి:
ఆటోనగర్ ఆల్ మోటార్స్ వర్కర్స్ యూనియన్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఆటోనగర్ ఆల్ మోటార్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటోనగర్ యూనియన్ లో 17



విభాగాలతో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పట్టణంలోకి లారీలు, ట్రాక్టర్లు వంటి వాహనాలు ఆంక్షలు నేపథ్యంలో రాకపోవడంతో పనులు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత పాలకులు ఆటోనగర్ కు స్థలాన్ని కేటాయిస్తామంటూ హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ఆటోనగర్ యూనియన్ కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఆటోనగర్ యూనియన్ కు స్థలాన్ని కేటాయించి అన్ని విభాగాల వారు వృత్తులు ఒకే దగ్గర పనులు చేసుకునే విధంగా సహకరిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు అక్కిరాజు గణేష్, యూనియన్ గౌరవ అధ్యక్షులు షఫీ, అజీమ్, అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గొల్లమందల మల్లేష్, కోశాధికారి పోలు శ్రీనివాస్, సలహాదారులు అబ్దుల్ బారి, యాకూబ్, గౌస్, ఉపాధ్యక్షులుగా రఫీ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఓటుహక్కు పై అవగాహన

మణుగూరు, మార్చి 12, ప్రజాజ్యోతి :
నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో, జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల, అకౌంట్స్ ప్రోగ్రామ్ అధికారి కమరతపు భానుచందర్ వారి ఆదేశాల మేరకు పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఓటు పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యుసిడి ఆఫీసర్ కృష్ణ పాల్గొని వారు మాట్లాడుతూ 18సం,,



నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటర్ నమోదుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫోన్లో యాప్ ద్వారా, ఓటరు గైడ్ సర్చ్ యువర్ నేమ్, ఇన్ ద ఓటర్ లిస్ట్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో ఫారం 6 బి, ఫారం 8, ఫారం 7, గురించి వివరించి ఆన్లైన్ ద్వారానే మీ ఓటు అప్లై చేసుకోవచ్చని మరియు తమ ఓటుని దుర్వినియోగం చేసుకోకుండా సరైన రీతిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఓటు ప్రతిజ్ఞ చేసి ఓటు అవేర్నెస్ పోస్టర్లు ప్రారంభించి , ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ డాక్టర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన కళాశాల యజమాన్యానికి జాగృతి యూత్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సేవలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను జయప్రదం చేయండి


ఖమ్మం కల్చరల్ మార్చి 12 ప్రజా జ్యోతి.
ఖమ్మం నగరంలో మార్చి14 ,15,16,17 తేదీల్లో సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే సేవలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను జయప్రదం చేయాలని




నిర్వాహకులు ధరావత్ రామ్మూర్తి , గూగులోత్ రాజు నాయక్ , భూక్యా బాలాజీ , బానోత్ సురేష్ నాయక్ , అంగోటి వీరు నాయక్ , భూక్యా రమేష్ , రాములతో పాటు బంజారా లాయర్లు గుగులోత్ వరుణ్ నాయక్ , దారావత్ రామదాసు నాయక్ , సేవలాల్ సేన రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ తదితరులు పాల్గొని పిలుపునిచ్చారు . అలాగే స్టేడియంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు . నిర్వాహకులు తీసుకున్న నిర్ణయాన్ని నాయకులు అభినందిస్తూ మొదటి బహుమతి బండారు రామకృష్ణ ( జనసేన జిల్లా నాయకులు ), రెండవ బహుమతి డాక్టర్ గుగులోతు శ్యాం నాయక్ ఎండి చెస్ట్ %డ% డయాబెటిస్ (శ్రీ బాలాజీ మల్టీ సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ ) , కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ లు స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చారని నిర్వాహకులు తెలిపారు .

## గాయపడిన వ్యక్తి మృతి

కారేపల్లి,మార్చి 12, ప్రజా జ్యోతి :



గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలంపల్లి గ్రామానికి చెందిన తేజావత్ రవికుమార్ సోమవారం సాయంత్రం తన ఇద్దరు కుమారులైన తేజావత్ మోక్షిత్,తేజావత్ భార్గవ్ లను ఖమ్మంలోని సెంచరీ హై స్కూల్లో దింపి, తిరుగు ప్రయాణమయ్యారు.రాత్రి సుమారు 7:30 సమయంలోహా హాలియా తండ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన గల ప్రహరీ గోడను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.
చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు.చికిత్స పొందుతూ రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మృతి చెందగా రవికుమార్ భార్య తేజావత్ జ్యోతి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజారామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

### ఓటర్ టర్న్ అవుట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలి

### నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయాలి

### కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , మార్చి 12, ప్రజాజ్యోతి :
రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించా లని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు




తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.
రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు . పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు




సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డిఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్, జడ్పీ సీఈవో ప్రసూన రాణి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, అశ్వరావుపేట తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పినపాక తహసిల్దార్ రాఘవరెడ్డి, ఇల్లందు తాసిల్దార్ శ్రీనివాసరావు,మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం మార్చి 12 ప్రజా జ్యోతి.
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 13,14వ తేదీల్లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటపల్ గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట,



ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన... కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఘనంగా మహిళా అభివృద్ధి శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

ఖమ్మం, మార్చి 12 ప్రజా జ్యోతి.
మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం స్థానిక భక్త రామదాసు



కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ట్రైనీ ఐపీఎస్ మౌనిక, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, జిల్లా బాలల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు భారతీయ రాణి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్స్, సఖీ కేంద్రం సిబ్బంది, ఉమెన్ ఎంపవర్మెంట్ హబ్ సిబ్బంది, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. కేజీబీవీ విద్యార్థులు, ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో 40 మంది ఉత్తమ మహిళా ఉద్యోగులకు సత్కారం చేయడం జరిగింది. డ్రాయింగ్, రంగోలి, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ లో ఫస్ట్ వచ్చిన కేజీబీవీ, ఎస్సీ వెల్ఫేర్, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల విద్యార్థులకు, బాలాసదన్ పిల్లలకు మెరిట్ సర్టిఫికెట్స్ మెమెంటోలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ మాట్లాడుతూ, మహిళలకు ఉన్నటువంటి చట్టాలు, హక్కులు గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశించి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రైనీ ఐపీఎస్ మౌనిక మాట్లాడుతూ, ఆడపిల్లలపై ఎలాంటి వివక్ష చూపించవద్దని, ఇంట్లో పిల్లల ప్రవర్తన పట్ల తల్లితండ్రులు అవగాహన కలిగి, పూర్తి జాగ్రత్తగా ఆడ పిల్లలను గమనిస్తూ వాళ్లను సక్రమమైన మార్గంలో పయనించేటట్టు చూడాలని తెలియజేశారు.

## జేవిఆర్ కళాశాల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

కూసుమంచి మార్చి12 ప్రజా జ్యోతి
స్థానిక కూసుమంచి మండలంలోని జే వి ఆర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు జీల చెరువు. నేలపట్ల . ఈశ్వర మాదారం. జక్కేపల్లి .నాయక న్ గూడెం ప్రభుత్వ ప్రైవేటు మోతే మండలంలోని మామిల్లగూడెం ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరికీ జేవిఆర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి లో పరీక్ష ఫ్యాడ్ స్కేల్ పెన్సిల్ పెన్ను చెక్మారా ఎరైజర్ మొదలైన వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ త్వరలో కూసుమంచి .చేగోమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కూడా పరీక్ష సామాగ్రి అందజేస్తామని తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల జేవిఆర్ కళాశాల అనీ , నిరుపేద విద్యార్థులకు అందుబాటులో మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న కళాశాల అని , పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఒక టైం టేబుల్ ప్రకారం చదువుకోవాలని,ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉత్తీర్ణులు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మంగిలాల్ . కెమిస్ట్రీ సార్. గంగాధర్. వీరబాబు. సైదులు. పాల్గొన్నారు.



## ఆర్యాణి సకల కళా వేదిక లో జాతీయస్థాయి కీర్తి రత్న పురస్కార పత్రం , మధుర గాన కళారత్న బిరుదును పొందిన ప్రముఖ గాయకుడు వి.వి.రెడ్డి.

### స్వర్ణ కంకణం అందించిన ఆర్యాణి సకల కళా వేదిక సంస్థ సభ్యులు.

ఖమ్మం కల్చరల్ మార్చి 12 ప్రజా జ్యోతి.
కరీంనగర్ లో జరిగిన ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ జై భారత్ 2024 అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గాయకులు వీవీ రెడ్డి కి ఆర్యాణి సకల కళా వేదిక సంస్థ సభ్యులు స్వర్ణ కంకణం చేతికి తొడిగారు . అలాగే 2024 సంవత్సరానికి గాను జై భారత్ అవార్డుతో




పాటు కీర్తి రత్న పురస్కారాన్ని అందజేసి “”మధుర గాన రత్న” బిరుదును ప్రదానం చేశారు . ఈ సందర్భంగా పలువురు కరీంనగర్ కళారంగ ప్రముఖుల వి.వి.రెడ్డి ని ఘనంగా సత్కరించి కళాభినందనలను తెలియజేశారు . కళా సేవకు మరియు ప్రతిభకు ప్రోత్సాహం అందజేయడంలో భాగంగా గాన కళా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి అందించిన 2024 జై భారత్ అవార్డు తో గౌరవం దక్కిందని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమేశ్వర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాక శ్రీధర్ , సంస్థ ప్రధాన సహాయ కార్యదర్శి శ్రీమతి మణీ రాయల్ , ప్రముఖ కవి పోర్ల వేణుగోపాలరావు , పర్యావరణవేత్త పి.రవిబాబు మరియు కళా రంగ ప్రముఖులు పాల్గొన్నారు .

## నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

### మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి పిలుపు

కూసుమంచి మార్చి12 ప్రజా జ్యోతి
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు, రేపు కూసుమంచి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ,



చౌటపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయ గూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.14వ తేదీన కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ ఖాళీ అనటం సమంజసం కాదు

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

మర్రిగూడెం,మార్చి,12(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ కావటం ఖాయం అంటూ ,కాంగ్రెస్ పార్టీకి కితాబ్ పలుకుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్



పార్టీలోకి వలసలు పోతున్నారంటూ జక్కిలి ఐలయ్య యాదవ్ అబద్ధపు మాటలు చెబుతూ పబ్బం గడుపుకున్నారంటూ బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ తెలిపారు. మంగళవారం మర్రిగూడెం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ టీడీపీ పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ ప్రెస్ మీట్ లు పెట్టడం సరికాదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.

## అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ నైజం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

మహబూబ్ నగర్ మార్చి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ నైజం అని, ఆర్భాటాలకు, కోలాహలాలకు ఆమడ దూరం ఉంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డిసిసి కార్యదర్శి ఎం కృష్ణయ్య ఆధ్వర్యంలో హన్వాడ మండలానికి చెందిన పలు గ్రామాల లేబర్ సంఘం అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మంగళ వారం




మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇక బిఆర్ఎస్ పార్టీ అనేది త్వరలో గత చరిత్ర మాత్రమే అవుతుందని , భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీ దే అని ఆయన స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దౌర్జన్యాలు, భూ కబ్జాలు, దోపిడీలు చేసేవారని, కానీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఇప్పుడు జరుగుతున్న ప్రజాపాలనలో ఆకర్షితులై కాంగ్రెస్ వైపు నాయకులు కార్యకర్తలు ప్రజలు చూస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఎవరు వచ్చినా, కాంగ్రెస్ పార్టీ అందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఎం కృష్ణయ్య, లేబర్ సంఘం టంకర గ్రామ అధ్యక్షులు బుడ్డన్న, మల్లేష్, దమిస్తాపూర్ వెంకటయ్య, కాటారం కృష్ణయ్య, కాటారం రామచంద్రయ్య, ఆంజనేయులు, పెద్దదర్పల్లి మల్లేష్, నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు పట్టణంలో పోలీసుల కవాతు

మహబూబ్ నగర్ మార్చి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ) టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు ఐ.టి.బీ.పి సిబ్బందితో జిల్లా కేంద్రం లోని 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.







ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఏ.ఆర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలిగినా ప్రజలలో భరోసా, ధైర్యం కల్పించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని చెప్పారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తుందన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసే పోలీసులకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. తెలంగాణ చౌరస్తా, ఆర్.టీ.సి బస్టాండ్, మల్లికార్జున ఎక్స్ రోడ్, న్యూ టౌన్, గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా మెట్టుగడ్డ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ స్వామి, టూ టౌన్ ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

దేవరకద్ర, మార్చి 12 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలం పెద్ద మునగల్ చెడ్ గ్రామంలో మంగళవారం విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందింది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పొలం దగ్గర గేదె మేత మేసుకుంటూ అనుకోకుండా బోరుబావికి వేసిన ఎల్ టి బోర్ లైన్ సర్వీస్ వైర్ తగలడంతో చనిపోయిందని గేదె యజమాని నరేష్ తెలిపారు. అడ్డాకుల మండల కేంద్రంలోని వెటర్నరీ డాక్టర్ పోస్టుమార్టం చేసి వెళ్లారని, మృతి చెందిన గేదె విలువ 80 వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# ఈ ఏడాది సింగరేణి ఆధ్వర్యంలో 1900 ఉద్యోగాల భర్తీ

### నూతన గనుల ఏర్పాటు కోసం ప్రత్యేక కృషి.. సింగరేణి ద్వారా మరో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు.. సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయం.. హైదరాబాద్ లో సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రకటన..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 12, ప్రజాజ్యోతి
సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని, మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బంజారా హిల్స్ లో నిర్మించనున్న సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాద్లో గెస్ట్ హౌస్ లేకపోవడం బాధాకరమని.. కార్మికులు, అధికారుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృహాన్ని ప్రారంభించే అవకాశం లభించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వ హిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అలాగే రామగుండంలో ఉన్న జెన్ కో ఆధ్వర్యంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో సింగరేణి థర్మల్



సామర్థ్యం 2800 మెగావాట్లకు చేరుతుందన్నారు. అలాగే సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొత్త గనులను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి తాడిచర్ల -2 గనిని సింగరేణికి కేటాయించేందుకు విజ్ఞప్తి చేయగా.. సానుకూల స్పందన లభించిందన్నారు. అలాగే నైనీ గని ప్రారంభానికి ఉన్న అవాంతరాలను తొలగించేందుకు ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడించడం జరిగిందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని భారీ జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, ఓపెన్ కాస్ట్ లపై పవన విద్యుత్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సింగరేణి సమస్యలపై మానవీయ కోణంలో ముందుకు వెళ్తున్నామని... తాము తీసుకునే నిర్ణయాలన్నీ సింగరేణి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసేవిగానే ఉంటాయన్నారు. సింగరేణి సంపదను పెంచడమే తమ లక్ష్యమని.. అలా పెంచిన సంపదను కార్మికులకు పంచడమే ధ్యేయమని ప్రకటించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందనీ, ఈ సంస్థను అభివృద్ధి చేయడం, కొత్త ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు ఉన్న మాదిరిగానే బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ 134 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థకు హైదరాబాద్ లో సొంత గెస్ట్ హౌస్ లేదని, రాష్ట్ర ప్రభుత్వం వారు సొంత గెస్ట్ హౌస్ కోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడమే కాక శంకుస్థాపనకు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత 100 రోజుల్లో సింగరేణిలో కార్మికుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంస్థను దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలబెడతామన్నారు.

సింగరేణి ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎంపీ, భారత మాజీ క్రికెట్ కెప్టెన్అజారుద్దీన్, ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

. తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే ఏపీలో పార్టీకి తీవ్ర నష్టమని తెలిసినా మనకు రాష్ట్రం ఇచ్చారు. కానీ, కేసీఆర్ పదేళ్లపాటు మహిళలు, ఆడబిడ్డలను పట్టించుకోలేదు. అందుకే మహిళల ఉసురు తగిలి ఆయన పదవి పోయింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తే.. కేసీఆర్ కుటుంబానికి కడుపుమంటగా ఉంది. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం వద్దంటూ ఆటో డ్రైవర్లతో ధర్నా చేయించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే రాజీవ్ ఆరోగ్యశ్రీని




కేసీఆర్ నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పథకాన్ని రూ.10లక్షలకు పెంచాం. కేసీఆర్, మోదీ కలిసి రూ.400 ఉన్న గ్యాస్ సిలెండర్ను రూ.1200 చేశారు. మహిళలకు భారం కావొద్దని మళ్లీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ పదేళ్లు డబ్బా కొట్టారు. పదేళ్లలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలి. మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా 100 మార్కెట్లు నిర్మించి, వారి ఉత్పత్తుల విక్రయం కోసం స్టాళ్లు ఏర్పాటు చేయిస్తాం అన్నారు. సీఎం కుర్చీలో పాలమూరు బిడ్డ కూర్చుంటే కొందరికి కడుపు మండుతోంది. మహిళలు గెలిపించిన ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కేసీఆర్, మోదీ కలిసి కుట్రలు చేస్తున్నారు. రైతుల పంటలు కొనని మోదీకి ఎందుకు ఓటు వేయాలి. ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోదీ అన్నారు. ఈ పదేళ్లలో 20 కోట్ల మందికి ఉద్యోగాలు ఇచ్చారా? తెలంగాణ ఏర్పాటును ఆయన ఎన్నోసార్లు అవమానించారు. సోనియాగాంధీ పార్లమెంట్ తలుపులు మూసివేసి తెలంగాణ ఇచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరాలని తలుపులు మూసి బిల్లు పాస్ చేయించారఅని సీఎం వివరించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీలను అమల్లోకి తీసుకు వస్తున్నదని, రేవంత్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పాటుపడుతున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇస్తున్నారు. ఇందులో భాగంగా 'మహాలక్ష్మి స్వశక్తి' మహిళా కార్యక్రమాన్ని రేవంత్రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో మంగళవారం నాడు ప్రారంభించారు. సీఎం రేవంత్రెడ్డితో పాటు మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను సీఎం ప్రకటించారు. మహిళలు ఉత్పత్తి చేసే ప్రతి వస్తువును అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కల్పించేందుకు మహాలక్ష్మి గ్రూప్ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నెలరోజుల్లో శిల్పారామం పక్కన ఈ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే మహిళా శక్తి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మహిళల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చామన్నారు. మహిళల అభివృద్ధికి అనేక పథకాలు చేపడుతున్నా మన్నారు. గత ప్రభుత్వం హయాంలో మహిళలు కన్నీళు పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహాలక్ష్ములను చేస్తామన్నారు. సోనియా మాటయిస్తే వెనక్కి వెళ్లరు.. మా నాయకురాలు సోనియా అనిగర్వంగా చెప్పుకుంటామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సోనియా ఇచ్చిన మాట ప్రకారం.. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణంతో జర్నీ ప్రారంభించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టిస్తామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ అడ్డుకుంటుందన్నారు. 90 రోజుల్లో 25కోట్లమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారన్నారు. మహిళా శక్తి సహకారంతో కేసీఆర్ ను బండకేసీ కొట్టి 100 మీటర్ల గోతిలో పాతిపెట్టి అధికారంలోకి వచ్చామన్నారు. అడ్డొస్తే బీఆర్ ఎస్ పైకి ప్రగతి రథాలు ఎక్కిస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీదర్ బాబు, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

పవిత్ర కర్తవ్యంగా భావిస్తారు. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. అల్లాహ్తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజు సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్ తో మొదలై ఇఫ్తార్తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున భుజించడాన్ని సహర్ అంటారు. ఫజర్ నమాజ్కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకో వచ్చు. ఇదే సహర్లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. సాధారణంగా అంత తెల్లవారుజామున ఆహారం తీసుకోవాలని అనిపించదు. కానీ, సహర్ భుజించకపోతే నిస్సత్తువ ఆవహిస్తుంది. దైవారాధనలో ఏకాగ్రత సడలుతుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహాయింపు ఉంటుంది. అయితే బాలింతలు, ప్రయాణంలో ఉన్నవారు ఆ తర్వాత వీటిని ఆచరించాల్సి ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి.

## కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

చింద్వారా నుంచి ఆయన కుమారుడు నకుల్నాథ్ పేరును ప్రకటించారు. కమల్నాథ్ కుమారుడికి వేరే స్థానం ప్రకటిస్తారని తొలుత వార్తలు వినిపించాయి. దీంతో సోమవారం కమల్నాథ్ ప్రెస్మీట్ పెట్టి క్లారిటీ ఇచ్చారు. మొత్తానికి కమల్నాథ్ కుమారుడికి సీటు ప్రకటించడంతో వదంతులకు ఫుల్ స్టాప్ పడింది. మొత్తం ఐదు రాష్ట్రాలకు సంబంధించి 43 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ అభ్యర్థులను వెల్లడించింది. తొలి జాబితాలో 39 మందిని ప్రకటించగా.. సెకండ్ లిస్టులో మాత్రం 43 మందిని ప్రకటించింది. 43 మందిలో జనరల్ కేటగిరీకి చెందినవారు 10 మంది కాగా.. 13 మంది ఓబీసీలు, 10 మంది ఎస్సీ, 9 మంది ఎస్టీ, ఒకరు ముస్లిం మైనారిటీకి చెందినవారని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. అసోంలోని జోర్హాట్ నుంచి



కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ పోటీ చేయనున్నారు. నకుల్ నాథ్ మధ్యప్రదేశ్లోని చింద్వారా నుంచి పోటీ చేయనున్నారు. రాహుల్ కస్వా రాజస్థాన్లోని చురు నుంచి, వైభవ్ గెహ్లాట్ రాజస్థాన్లోని జలోర్ నుంచి పోటీ చేయనున్నారు. మధ్యప్రదేశ్లోని భింద్ నుంచి ఫూల్సింగ్ బరయ్య పోటీ చేయనున్నారు. ఇక బీజేపీ సెకండ్ లిస్టు కూడా ఈ రాత్రికి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సోమవారం ప్రధాని మోడీ సమక్షంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తయింది. రెండో జాబితాలో 100 మందికి పైగా అభ్యర్థులను ప్రకటించే ఛాన్సుంది. ఈ జాబితాలో పలువురు కీలక నేతలు ఉన్నట్లు సమాచారం.

## భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అమిత్షా

హైదరాబాద్,మార్చి12: హైదరాబాద్లో నిర్వహించిన బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళన సభలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్షా నేరుగా అక్కడి నుంచి ఓల్డ్ సిటీ వెళ్లారు. అక్కడ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమిత్షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో అమిత్షాతో పాటు కిషన్ రెడ్డి, హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవి లత కూడా పాల్గొన్నారు.

## తప్పుడు సమాచార వ్యాప్తికి అడ్డుకట్ట

మొదటిపేజీ తరువాయి..

మీడియాను కట్టడి చేసినట్లు పేర్కొంది. యూట్యూబ్లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది. గూగుల్కు చెందిన ఏఐ జెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్లో ఎన్నికలకు సంబంధించిన వార్తలు, సమాచారం కూడా అధీకృత వేదికల నుంచే డిస్ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే తప్పుడు సమాచారం, హింసను ప్రేరేపించేవి, విద్వేష వ్యాఖ్యల విషయంలో విధానాలు రూపొందించినట్లు పేర్కొంది. పాలసీకి వ్యతిరేకంగా ఉన్న కంటెంట్ను తొలగించేందుకు గానూ మనుషులతో పాటు మెషిన్ లెర్నింగ్ను కూడా వినియోగించనున్నట్లు తెలిపింది. ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల మీదా కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్లో పేర్కొంది.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967